నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 15 ఏప్రిల్ 2024 | పేజీలు 19


## హక్కుల కోసం గొంతెత్తిన స్వరం.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఘన నివాళులర్పించిన జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** హక్కుల కోసం గొంతెత్తిన స్వరం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ అని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎలా నడుచుకోవాలో, రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడు అంబేద్క ర్ అన్నారు. విభిన్న అంశాలపై ఎంతో విస్తృతంగా రచనలు చేశారు. ప్రజాస్వామ్యం, అంటరానితనం, కుల నిర్మూలన, మతమార్పిడి, బౌద్ధమతం, హిందూ మతంలోని చిక్కుముడులు, ఆర్థిక సంస్కరణలు–దళితులు, భారతదేశ చరిత్ర, మొదలైన వాటిపై ఆయన రచనలు ఎంతో ప్రఖ్యాతి చెందాయి అన్నారు. అలాగే అంబేద్కర్ భారతీయ సామాజిక వ్యవస్థను మార్చడం కోసం జీవితాంతం కృషి చేశారు. దళితుల హక్కులు, అభ్యున్నతి కోసం జీవితకాలం పోరాటం చేసిన యోధుడిగా గుర్తింపు పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, దళిత నాయకులు, జెసి అభిమానులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే జగన్ డ్రామా

### జగన్‌కు డ్రామాలు కొత్త కాదు

- అర మీసం తీయించుకోవడానికి సిద్ధంగా ఉండు.. ప్రకాష్ రెడ్డి
- ఓటమి భయంతో జగన్ రాళ్ల దాడి డ్రామాకు తెర లేపారు
- బీసీలను చంపినప్పుడు ఎక్కడికి వెళ్లారు... వైసీపీ నాయకులంతా..
- కనగానపల్లి జయహో బీసీ సభలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- పార్టీలోకి సర్పంచ్ సహా కీలక వైసీపీ నాయకులు చేరిక

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** రాప్తాడులో ఓడిపోతే.. అర మీసం తీయించుకుంటానని సవాల్ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దానికి సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజవర్గ ఇన్ ఛార్జి శ్రీరామ్ సూచించారు. కనగానపల్లి మండల కేంద్రంలో జయహో బీసీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పరిటాల సునీత, శ్రీరామ్ కు స్థానిక బీసీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ ఊరేగింపు నిర్వహించారు. దీంతో కనగానపల్లిలో ఒక సందడి వాతావరణం నెలకొంది. సభ ప్రారంభంకు ముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ప్రారంభించారు. కనగానపల్లి పంచాయతీ వైకాపా సర్పంచ్ బోయ రామకృష్ణ తన శ్రేయోభిలాషులు, అనుచరులు 150 కుటుంబాల నుంచి 300 మందితో కలసి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పరిటాల సునీత, శ్రీరామ్ వీరికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ నిన్నటి వరకు గెలుస్తానని ప్రగల్భాలు పలికిన ప్రకాష్ రెడ్డి ఇప్పుడు తన

మిగతా 2లో



రాయలసీమలో టీడీపీ సాగునీరును కాలువలలో పారిస్తే, సీఎం జగన్‌అదే కాలవల్లో రక్తాన్ని పారించే విధంగా తన పాలనతో వ్యవహరిస్తున్నారని బాలకృష్ణ మండిపడ్డారు.

## ఈసారి కూడా జగన్ వస్తే ఇంకేం మిగలదు..

### హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

- టిడిపికి కార్యకర్తలే బలం
- కల్లూరులో భారీ రోడ్ షో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం
- బండారు శ్రావణి శ్రీ, అంబికా లక్ష్మీనారాయణను అధిక మెజారిటీతో గెలిపించండి..
- వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డ బాలయ్య...

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** బాలకృష్ణ స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా ఆదివారం కల్లూరు గ్రామంలో బహిరంగ సభ ఉద్దేశించి మాట్లాడుతూ.... తన సొంత చెల్లి, తల్లిని అధికార దాహంతో వారిని రోడ్డుపాలు చేయడం జరిగిందన్నారు. ఇదే సందర్భంలో తన సొంత బాబాయిని హత్య చేసిన వారిని వెనకేసుకుని వచ్చి, వారికి రాజకీయ పదవులు అంట కట్టడం, వారిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలప డం వంటి విషయాలు జగన్ నిరంకుశ విధానానికి నిదర్శనమన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అన్ని వర్గాలను నిండా ముంచిన ఘనత వైకాపా అధినే త సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. బిసిలు, ముస్లింలకు, మహిళల సంక్షేమం కోసం టిడిపి కట్టుబ డి ఉందని, ముఖ్యంగా దివంగత నందమూరి ఎన్టీ రామారావు తో పాటు నారా చంద్రబాబు నాయు డు ఎంతో చేశారని బాలకృష్ణ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

04

## అనంత కు ఏమి చేశారని ఓటు అడుగుతారు..

- డంపింగ్ యార్డ్ తరలించలేదు..
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఊసే లేదు..
- వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం..
- తెలుగుదేశం జనసేన బిజెపి కూటమితోనే సువర్ణ పాలన..
- బాలయ్య స్వర్ణాంధ్ర సాధికార యాత్రకు అపూర్వ స్వాగతం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎంపీగా.. ఎమ్మెల్యేగా.. గెలిపించిన ప్రజలకు ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి



04



## మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ మహనీయుడని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి మహోత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితం ఎలా ఆదర్శప్రాయంగా మారింది అనేది విస్తృతంగా తెలియజేయాలన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో అందరూ సమానమే అని, తక్కువ, ఎక్కువ అని కాకుండా అందరికీ అన్ని హక్కులు కల్పించడం జరిగిందని, కులనిర్మూలనకు

మిగతా 3లో



## పేదల కళ్లల్లో ఆనందం చూడడమే జగనన్న ఆశయం

### ఎన్నికల ప్రచారంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుపే దల కళ్ళల్లో ఆనందం చూడడమే ఆశయంగా పెట్టుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి అధికారం చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధంగా కృషి చేయాలని ఓటర్లను ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ అభ్యర్థించారు. ఆది వారం యర్రదొడ్డి గ్రామ పంచాయతీలోని రాందాస్ తాండా, మీటే నాయక్ తాండా, బోడే నాయక్ తాండా, కొత్త పల్లి, నాగురిపల్లి, రొద్దంవారిపల్లి గ్రామాలలో స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగ నిర్మా త, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్‌జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా 02

## నగరంలో భారీ అగ్ని ప్రమాదం

### పెద్దఎత్తున నష్టం

### అనంతలో రోజురోజుకూ పెరిగిపోతున్న అగ్ని ప్రమాదాలు

### నివారణ చర్యలు చేపట్టరా?



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని గుత్తి రోడ్డులో ఉన్న హనుమాన్ ఎంటర్ప్రైజెస్ గోడౌన్లో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఏసీలు, కూలర్లు, ఎలక్ట్రానిక్ సామాగ్రిని ఉంచిన గోడౌన్ లో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో పెద్దఎత్తున అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురై అగ్నిమాపక శాఖ కు సమాచారాన్ని అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ సంఘటనతో భారీ ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. వీటి విలువ దాదాపుగా రూ. 2.50 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. నగరంలో ఇంత పెద్ద ఎత్తున ప్రమాదం చోటుచేసుకుని భారీగా ఆస్తి నష్టం జరగడం జిల్లా చరిత్రలో ఇదే తొలిసారి అని అక్కడ ఉన్నవారు అంటున్నారు. అసలు ప్రమాదం ఎలా

మిగతా 2లో

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం..



అన్నదానం చేస్తున్న ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి, బ్రాహ్మణులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ కామితార్థద శ్రీ మహాగణపతి పంచాయతన ఆలయం పునః ప్రతిష్ట జరిగి మండలం రోజులు పూర్తయిన సందర్భంగా ఆదివారము స్వామివారికి పూజ కైంకర్యాలు జరిగిన తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ విద్యార్థులు ప్రశాంత్ లక్ష్మను, భాను కళ్యాణ్, గణేష్ భరద్వాజ, హర్షవర్ధన్ శర్మ, భార్గవ్ శర్మ, వినయ్ మహేష్, నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి. డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదాన కార్యక్రమం చేశామన్నారు.

### అంబేద్కర్ ప్రజల హృదయాల్లో జీవించే ఉన్నాడు : టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ నేడు మన మధ్య లేకున్నా ఆయన ప్రజల హృదయాల్లో జీవించే ఉన్నాడని వైసిపి టౌన్ కన్వీనర్ కేశవ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కనేకల్ మండల కేంద్రం కోడి కాలువ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం మరియు కొత్తపల్లి మాల్యం ప్రజల గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు కులమతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన సెట్ అలా అనుగుణంగానే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. అలాంటి నాయకుని జయంతి వేడుకలు లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. బిజెపి నాయకులు మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, గువ్వల రాజేష్ రెడ్డి, మాల్యం ఎల్లప్పచ రోల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, రైతు సలహా సంఘం మండల అధ్యక్షులు ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే జగన్ డ్రామా

▸▸ మొదటి పేజీ తరువాయి



సొంత పార్టీ నాయకుల్ని కాపాడుకోలేకపోతున్నారు. అన్ని మండలాల్లో చేరికలు చూసి ఎమ్మెల్యే సోదరులకు వణుకు పుట్టిందన్నారు. బీసీలపై దాడులు చేసి.. ఇప్పుడు ఓట్ల కోసం మళ్లీ బీసీల జపం చేస్తున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలోకి చేరిన నాయకులంతా టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు. గెలుపు ఎప్పుడో ఖరారైందని.. కానీ మీరిచ్చే భారీ మెజార్టీ చూసి ప్రకాష్ రెడ్డి మోహం కూడా చూపించలేని పరిస్థితి ఉండాలన్నారు. మరోవైపు శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడితే అర మీసం తీయించుకుంటానన్న మాటలు గుర్తున్నాయా ప్రకాష్ రెడ్డి అని ప్రశ్నించారు. ఇక నీ కథ ముగిసిందని.. అరగుండు, అర మీసంతో నియోజకవర్గం విడిచి వెళ్లడానికి సిద్ధంగా ఉండు అంటూ సూచించారు. తెల్ల చొక్క వెనుక బొక్కల బనియన్ వేసుకున్నానని కల్లబొల్లి మాటలు చెప్పి.. ఎన్నికల్లో గెలిచావని ఆ తర్వాత సామాన్య ప్రజలతో పాటు మీ పార్టీ నాయకులు, కార్యకర్తల్ని సైతం ఇబ్బందులకు గురి చేశావన్నారు. నీ ఓటమి కోసం ప్రజలతో పాటు మీ పార్టీ నాయకులు కూడా ఎదురు చూస్తున్నారని శ్రీరామ్ అన్నారు. బీసీలను అడుగడుగునా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి వారే బుద్ధి చెబుతారన్నారు....

### అప్పుడు కోడికత్తి.. ఇప్పుడు రాయి డ్రామాలు

2019 ఎన్నికల ముందు కోడికత్తితో దాడి చేశారని సానుభూతి డ్రామాలు ఆడిన సీఎం జగన్ ఈసారి...రాళ్ల దాడి పేరుతో ఇంకో డ్రామాకు తెరలేపారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం కావడంతో విజయవాడలో ఈ డ్రామాకు తెరలేపారన్నారు. నాలుగు రోజుల్లో సంచలనమైన సంఘటన జరుగుతుందని.. ఎన్నికల మూడ్ ను మార్చేస్తుందంటూ వైసీపీ నేత అవుతు శ్రీధర్ రెడ్డి చెప్పిన నాలగవ రోజే ఈ గులకరాయి సంఘటన జరగడం ఏంటని ప్రశ్నించారు. రాత్రి 7 గంటల నుంచి కరెంటు తీసేయడం.. 8.10కి దాడి ఘటన అంటూ ప్రచారం చేయటం..ఇవన్నీ అనుమానాలకు దారి తీస్తున్నాయన్నారు. ఒక వేళ నిజంగా దాడి జరిగితే.. వైసిపి కార్యకర్తలు, పోలీసులు అక్కడే ఉన్నారు కదా.. నిందితుడిని ఎందుకు పట్టుకోలేక పోయారన్నారు. ఇదంతా చూస్తుంటే ఈ దాడి చేయించుకున్నది మీరేనని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. క్యాట్ బాల్తో దాడి జరిగితే సరిగ్గా ఎలా కనుబొమ్మపై తగులుతుందని.. ఇవన్నీ నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదన్నారు. మీ డ్రామాలను ప్రజలు నమ్మే రోజులు పోయాయని.. మీకు గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని సునీత అన్నారు.

## మురడి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్

**పార్టీలకు అతీతంగా యువకులను ప్రోత్సహిస్తున్న మురడి నాయకులు**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమీపిస్తున్న వేళ మురిడి గ్రామంలో రాజకీయ నాయకులు పార్టీని పక్కనపెట్టి ఆ గ్రామంలో ఉండే యువకులను ప్రోత్సహించడానికి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. మండల పరిధిలోని మురిడి గ్రామంలో వైఎస్ఆర్సిపి సర్పంచ్ గంగన్న, తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ గంగాధర్, పెద్దముడి ఆనంద్ రెడ్డి, కురుబ పరమేశ్వరప్ప ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. కబడ్డీ టోర్నమెంట్లో మొదటి బహుమతికి ఎంపీటీసీ గంగాధర్ 9వేల రూపాయలు, రెండవ బహుమతికి కురుబ పరమేశ్వరప్ప 6000 రూపాయలు, మూడో బహుమతి సర్పంచ్ గంగప్ప 3 వేల రూపాయలు యువకుల కోసం వారి సొంత నిధులతో కబడ్డీ ప్రోగ్రామ్ను ఏర్పాటు చేశారు. గత రెండు రోజుల క్రితం మురిడి ఆంజనేయస్వామి రథోత్సవం కార్యక్రమం అనంతరం గ్రామంలో ఆటలు పోటీలు, భజన కార్యక్రమాలు, డ్రామా కబడ్డీ తదితర కార్యక్రమాలను ఆ గ్రామంలో నిర్వహిస్తున్నారు. కబడ్డీ పోటీల్లో గెలిచిన వ్యక్తులకు వారు బహుమతులు అందించారు. అంతరం ఈ సందర్భంగా ఎంపీటీసీ గంగాధర్, సర్పంచ్ గంగన్న మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి మా గ్రామంలో యువకులను ప్రోత్సహించడానికి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించినట్లు వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా స్నేహ పూర్వితంగా మా గ్రామంలో యువకులను ఉత్సాహవంతులను ఆటల పార్టీలో పాల్గొనే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తామని వారు అన్నారు. అనంతరం కబడ్డీ చేతులకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరంధామ, కురుబ రామాంజనేయులు, పెద్దమడి వెంకట్ రెడ్డి, చిన్న వీర, గోపాలు, తిప్పేస్వామి, నాగరాజు, నాగయ్య, జయరాం, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత బాంధవుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అణగారిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, దళిత బాంధవుడు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, మహనీయుని ఆశయ స్ఫూర్తిని మనందరం కొనసాగించాలని విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి, సూపర్ మార్కెట్ నిర్వాహకులు గంగోల రాజు పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక జోగప్ప కట్ట వీధి వద్ద మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని , ఆయన సేవలను కొనియాడారు. సాంఘిక దురాచారాలు, అస్పృశ్యత నివారణకు ఆయన ఎంతగానో కృషి చేశారని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రాణించాలంటే చదివే సరియైన పరిష్కార మార్గమని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకునే విధంగా ప్రోత్సహించాలని చెప్పిన గొప్ప వ్యక్తిగా పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వాలను రాజ్యాంగం ద్వారా అందించిన గొప్ప మహనీయులు భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. స్వతంత్ర భారతానికి రాజ్యాంగం అనే గొప్ప ఆయుధాన్ని అందించిన మేధావి బిఆర్ అంబేద్కర్ అని కీర్తించారు. మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దాసరి ఆదినారాయణ, కుల్లాయప్ప, తేజ, కృష్ణమోహన్, చాముండీ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో ఆనందం

▸▸ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రభు త్వాన్ని ఇచ్చిన సంక్షేమంతో నిరు పేదలందరూ చాలా సంతోషంగా ఉన్నా రన్నారు. అదేవిధంగా నాడు నేడు కార్యక్ర మం ద్వారా విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరిచి విప్లవాత్మకమైన మార్పులెన్నో చేపట్టా రన్నారు. సంక్షేమం కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా జగన న్నతోనే సాధ్యమ వుతుందన్నారు. మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వ దించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి భూక్యా రాధాకృష్ణ నాయక్, మండల కన్వీనర్ ప్రకాష్, జే సి ఎస్ కన్వీనర్ లింగాల మధుసూదన్ రెడ్డి, రూరల్ మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలో భారీ అగ్ని ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి



జరిగింది. ప్రమాదానికి ఒక ప్రధాన కారణం ఏంటి అని కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టాల్సి ఉంది. ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా లేక షార్ట్ సర్క్యూట్ జరిగిందా..... లేక ఎవరైనా కావాలని తగలబెట్టారా అనే అనుమానాలు పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి. వీటికి సంబంధించి అంత భారీ మొత్తంలో వాటిని అక్కడ ఎందుకు నిలువ ఉంచారు వీటికి ఎలాంటి అనుమతులు తీసుకున్నారు తదితర అంశాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

### అనంతలో రోజురోజుకూ పెరుగుతున్న అగ్ని ప్రమాదాలు

నగర పరిధిలో అగ్ని ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇళ్ల మధ్యలో వ్యాపార సముదాయాలను యదేచ్ఛగా ఏర్పాటు చేస్తున్న వైనం నగరంలో పెద్ద ఎత్తున కనిపిస్తోంది. నగరంలోని భాగ్యనగర్ ల పాత టైర్ల షాపులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని పెద్ద ఎత్తున ఆస్తి నష్టం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎలాంటి నివేదికలను అధికారులు వెల్లడించలేదు. వాటిని కేవలం ప్రమాదమని చేతులు దులుపుకున్నారు. నగరం నడిబొడ్డులోని సూర్య నగర్ 80 ఫీట్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అక్కడ ఎవరు ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి ప్రమాదాలు అనంతపురం నగరంలో గత కొద్ది రోజులుగా పెద్ద సంఖ్యలో జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం తోడు ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా వ్యాపార సముదాయాలను ప్రజల ఇళ్ల మధ్య నిర్వహిస్తూ ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీటితోపాటు ఆయా ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్న సంఘటనలు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయి. వీటన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత అధికారులదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రాణ నష్టం జరిగితే తప్ప అధికారులు స్పందించరా అంటూ వారిపై ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల యంత్రాంగం వీటిపై చర్యలు తీసుకుంటుందా అనేది వేచి చూద్దాం.



### 30 యాదవ కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో టీడీపీలో చేరిక

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో 30 కుటుంబాలకు చెందిన యాదవ కుల సోదరులు ఆదివారం కళ్యాణదుర్గం పట్టణం నందు ఉన్న ప్రజా వేదిక వద్ద స్వచ్ఛందంగా కళ్యాణదుర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో వైకాపాను వీడి టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారందరికీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సాదరంగా ఆహ్వానించారు.

# మహాశక్తి పథకాల ద్వారా మహిళలకు లబ్ధి

## ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి, బొమ్మగానిపల్లి తాండా గ్రామాల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మిని మీనిఫెస్టోలోని మహాశక్తి పథకాలు ఇంటికి మూడు సిలిండర్లు, 18ఏళ్ళు నిండి 59 ఏళ్ల వసున్న వారికి ప్రతి నెల 1500 రూపాయలు, ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయల చొప్పున అందిస్తారని, మహిళలకు జిల్లాలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్లు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

## ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సోదరి రాధామాదవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రోడ్లన్ని గుంతలమయమై చాలా అద్వానా స్థితిలో ఉన్నాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటిని నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# స్నేహితుడి కష్టానికి చేయూతగా నిలిచిన నార్త్ స్కూల్ 1998-99 పూర్వ విద్యార్థులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నార్త్ స్కూల్ పాఠశాలలో 1998-99 పూర్వ విద్యార్థులు కష్టంలో ఉన్న తన తోటి స్నేహితుడికి చేయూతగా వికలాంగుల ద్విచక్ర వాహనం అందించాలనే ఉద్దేశంతో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ కలిసి లక్ష 20 వేల రూపాయలు విలువ చేసే ద్విచక్ర వాహనాన్ని వారి గురువు హెడ్‌మాస్టర్ కిష్టప్ప చేతుల మీదుగా ఎస్.మహబూబ్ బాషాకు అందజేశారు. ఈ సందర్భంగా గురువు కిష్టప్ప మాట్లాడుతూ.. ఇలాంటి మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం, తనని సత్కరించడం చాలా ఆనందదాయకంగా ఉందని, తన విద్యార్థి కష్టంలో తోటి విద్యార్థులు కూడా గుర్తించి ఆర్థిక సాయం అందించి ఇలా ఒకరికొకరు సహాయం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయాలని, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం గురువుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల ఏవిధంగా ఉండాలో తెలియజేస్తూ.. వారి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులందరూ వారి తీపి జ్ఞాపకాలను తెలియజేసుకుంటూ, ఒకరికొకరు ఆనందంగా వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే మంచి సేవా కార్యక్రమాలు ముమ్ముందు కూడా చేస్తామని ఒకరికొకరు సహాయ సహకారాలు చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# 20కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలోకి చేరిక



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 20కుటుంబాలు హోసగుడం గ్రామంలో ఆదివారం మెట్టు గోవిందరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పరిధిలోని హోసగుడం గ్రామానికి చెందిన 20కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి మండల కన్వీనర్ మల్లాపూర్ మండల స్వామి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, రాళ్ల తిమ్మారెడ్డి, కొండే వెంకటేశులు, స్టోర్ డీలర్ శివారెడ్డి వీరి సమక్షంలో వైసిపి పార్టీలోకి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తేవడానికి ప్రజలందరూ కలిసి రావడం, అభ్యర్థి అయిన నన్ను బలపరచడం, మరొక్కసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు చెప్పిన హామీలన్నీ నెరవేర్చకుండా పబ్బం గడిపిన చంద్రబాబు నాయుడు మరొకసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల, పేద ప్రజల అభ్యున్నతకు శక్తివంచనీయ లేకుండా శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని వసగుడం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల కన్వీనర్ వన్నూరు స్వామి మాట్లాడుతూ రాయదుర్గం అభివృద్ధి కొరకు, రాష్ట్ర అభివృద్ధి కొరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై అభాండాలు వేస్తూ,కొన్ని పత్రికలలో ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాపిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని పై బురద చల్లడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన ప్రతిపక్ష నాయకుల పై మండిపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి ను అత్యధిక మెజార్టీతో డి హిరహాల్ మండలంలోని ఉన్న ప్రజలు గెలిపించాలని మండల కన్వీనర్ వన్నూరు స్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాజురకళ్ళు శ్రీనివాస్ రెడ్డి, పులకుర్తి చంద్ర, హనుమంతు, నాగ, గొల్ల సురేష్ నల్లబండ్ల వన్నూరప్ప, వైసిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్

⏩ మొదటి పేజీ తరువాయి

ఆయన కృషి చేశారని, ప్రతి ఒక్కరూ మనసులే అని, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనేది ప్రపంచంలో ఎక్కడా లేదని, డా.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశంలో పుట్టడం పెద్ద వరం అన్నారు. ప్రతి ఒక్కరికి ఏం కావాలి, ఏ పని చేయాలి, ఎక్కడికి వెళ్లాలి, తదితర అన్ని అవకాశాలను అందరికీ హక్కుగా కల్పించారన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ స్వతంత్ర సమరయోధుడని, ఆయనకు భారతరత్న ఇవ్వడం జరిగిందని, ఆయన ఆశయాలను కొనసాగించాల న్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరి చేతికిచ్చిన హక్కు ఓటు హక్కు అని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకో వాలని, డా.బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురా వాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ మాట్లాడు తూ డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. చిన్నప్పుడు ఆయన ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని, చిన్న వయసులోనే అందరూ సమానమే అని భావించారని, అందుకోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆర్థిక, రాజకీయవేత్తగా ఎన్నో సేవలు చేశారని, ఎవరైనా వారు అనుకున్నది సాధించవచ్చని నిరూపించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగంలో సామాజిక న్యాయాన్ని పొందుపరిచారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులంతా గొప్ప చదువులు చదవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో 18 సంవత్సరాలు దాటి ఓటు హక్కు కలిగిన వారు ఓటు వేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. చిన్నప్పుడు ఆయన ఎన్నో వివక్షలను ఎదుర్కొన్నారని, దాని నుంచి బయట పడేందుకు విద్య అనేది ఒకటే మార్గమని భావించి ఉన్నత విద్యాభ్యసించారన్నారు. సమాజంలో మార్పు, సమానత్వం తీసుకురావడం కోసం, బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కు కల్పించేందుకు కోసం ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి మహోత్సవాల కేక్ ను జిల్లా కలెక్టర్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు, ఎస్డీసి ఆనంద్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మెప్మా పిడి విజయలక్ష్మి, డీపీఓ ప్రభాకర్ రావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రామసుబ్బారెడ్డి, డివిఈఓ వెంకటరమణ నాయక్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశేనాయక్, కలెక్టరేట్ ఏఓ అంజన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగభూషణం, కలెక్టరేట్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నీకోసం జీవిస్తే నీలోనే నిలిచి పోతావ్ జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపో తావ్ అన్న డాక్టర్ అంబే ద్కర్ జయంతి వేడుకలను గుండ్లపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, కన్వీనర్ మచ్చన్న, జేపీసీ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రేఖమ్మ భర్త వెంకట్ రెడ్డి, సర్పంచులు పురుషోత్తం, కేశవరెడ్డి, రామి రెడ్డి, నాయకులు కర్ణాకర్ పురుషోత్తంరాజు, శ్రీనివాస్ నాయక్, ధనంజయ గురుమూర్తి, పాతన్న ముత్యాల రెడ్డి, అనిల్, ధనంజయ, మాలతిప్పేస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ ఏజెంట్లు ఈ 30రోజులు తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం పనిచేయండి : అమిలినేని యశ్వంత్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెకాలనీలో బూత్ ఏజెంట్లతో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిలినేని యశ్వంత్ చౌదరి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బూత్ ఏజెంట్లు జాగ్రత్తగా, సంయమనంతో ఉండాలని, అలాగే బూత్ లో మన పార్టీకి చెందిన వ్యక్తుల ఓట్లు పూర్తి స్థాయిలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు వేసేలా చూడాల్సిన బాధ్యత ఉంటుందని దాన్ని విస్మరించకుండా చూసుకోవాలని వంద శాతం ఓటింగ్ జరిగేలా బూత్ ఏజెంట్లతో పాటు స్థానిక నాయకులు చూసుకోవాలాని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యాన్‌కు ఓటు...ప్రగతికి చోటు

## ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

### వైసీపీకి పెరుగుతున్న ప్రజాదరణ.. కార్యకర్తల్లో జోష్



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేస్తే.. అభివృద్ధికి వేసినట్లు అని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండలం కేకే.అగ్రహారం, సంజీవపురం, బొమ్మలాటపల్లి గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి అనంతపురం ఎంపీ శంకర్ నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు చేపట్టారు.గ్రామాల్లో రోజురోజుకు వైఎస్సార్సీపీకి ప్రజాదరణ పెరుగుతుండటంతో కార్యకర్తల్లో రెట్టింపు జోష్ తో ప్రజలు నీరాజనం పలుకుతున్నారుపార్టీ శ్రేణులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరించారు. "ఫ్యాన్ " గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.వీరాంజనేయులు మాట్లాడుతూ...పేద వర్గాలకు జగనన్న పాలనలోనే మంచి జరుగుతుందన్నారు. పేదలను ఆదుకోవాలన్న ఆలోచన చంద్రబాబుకు లేదన్నారు. 2019 నుంచి ఐదేళ్ల పాటు పేద ప్రజల అభివృద్ధికి కృషి చేసిన జగనన్నను వచ్చే ఎన్నికల్లో గెలిపించు కుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ గెలుపుతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. టిడిపి ఓటమి భయంతో జగనన్నపై కుట్రలు చేస్తుందని, ప్రజల మద్దతు ఉన్నంతవరకు ఏమి చేయలేరన్నారు. నియోజకవర్గంలో టిడిపి పరిస్థితి ముడుముక్కలాటగా ఉందని వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డీఈవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. డిఈఓ వరలక్ష్మి, ఏసీ గోవిందనాయక్ విద్యాశాఖ అధికారులు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం..

• దురహంకారంపై గొంతెత్తిన స్వరం..

• డాక్టర్ బీఆర్ అంబేద్కర్ •ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** అంటరా నితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం.. దురహంకారంపై గొంతెత్తిన స్వరం.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దళిత నాయకులతో కలిసి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు.. అందరివాడు, రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడు అన్నారు. ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. అనంతరం దళిత నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఈసారి కూడా జగన్ వస్తే ఇంకేం మిగలదు..

▸▸ మొదటి పేజీ తరువాయి

జగన్ అధికారంలో వచ్చి టిడిపి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేయడం జరిగింది అన్నారు. ప్రధానంగా అడ్డమైన నిబంధనలతో ముస్లింల సంక్షేమ పథకాలు కోతకోసిన ఘనత సైకో జగన్ కే దక్కుతుం దన్నారు. రాబోయే ఎన్నికలలో వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మి ప్రజలు తప్పు చేయకుండా సంస్కా రంతో వ్యవహరించి టిడిపి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టే విధంగా ప్రతి ఒక్కరు సహకరిచాలని ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ కోరారు. సింగనమలను అభివృద్ధి చేయాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి బండారి శ్రావణి శ్రీని, పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణను మీ అమూల్య మైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడ్ను, మాజీ జెడ్పిటిసి గాండ్ల విశాలాక్షి, బుక్కరాయ సముద్రం రామలింగారెడ్డి, గేట్ కృష్ణారెడ్డి బీసీ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ బోలె పాండు, దేగల కృష్ణమూర్తి నాయకుల్ను ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంత కు ఏమి చేశారని ఓటు అడుగుతారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతకు ఏమి చేశారని ఓటు అడుగుతారని హిందూపురం శాసనసభ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నందమూరి బాలకృష్ణ ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం కూడలిలో బాలయ్య నిర్వహించిన స్వర్ణాంధ్ర సాధికార యాత్రకు అనంత ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతపురం కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, బిజెపి నాయకులు లలిత్ కుమార్ తదితరులు వేదికపై నుండి ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. అనంత నగరంలో వైసిపి చేసిన అభివృద్ధి శూన్యమని.. నగరం రోజురోజుకి విస్తరిస్తున్న క్రమంలో డంపింగ్ యార్డ్ ను సుదూరానికి తరలించాలన్న కనీస ధ్యాస కూడా ఇక్కడ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కి లేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేని కారణంగా నగరంలో అనేక సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని, ఎమ్మెల్యే అనంత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హామీ నిలుపుకోలేకపో యారన్నారు. ఎన్నికలకు ముందు కాకమ్మ కబుర్లు చెప్పడం తప్ప.. వైసీపీ నేతలు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. అనంతపురం కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ లను అఖండ మెజార్టీతో గెలిపిస్తే అనంత నగర రూపురేఖలే మారుస్తామని బాలయ్య హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జై టిడిపి.. జై జై బాలయ్య నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. టిడిపి జనసేన జెండాలతో కార్యకర్తలు బైక్ లపై హెూరెత్తించారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ...
# రాష్ట్రానికి ప్రత్యేక హెూదా

### ఉరవకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధ్యమని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి పట్టణంలోని లక్ష్మీ నరసింహ కాలనీ, డ్రైవర్ కాలనీల్లో కాంగ్రెస్, సిపిఎం శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాలనీవాసులు వై మధుసూదన్ రెడ్డికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. తొలుత ఆయన అక్కడ ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. స్వామి ఆశీర్వచనాన్ని అందుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల రెడ్డి రాకతో పార్టీకి ఎంతో ఆదరణ పెరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర విభజన హామీలు సాధించడంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించకపోగా, ఆయన అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని మండిపడ్డారు. విభజన హామీలు అమలుతోపాటు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేనేతలకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొమ్మిది గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారు. రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది అర్హులకు పింఛన్ అందిస్తామని, అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పింఛన్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. మహిళలకు నెలకు రూ.8,500లు చొప్పున ఏడాదికి రూ.లక్ష ఇస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ బాధ్యతగా తీసుకుంటామన్నారు. చేనేత ఉత్పత్తులకు మద్దతు ధర అందించేందుకు అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగాటి చెన్నప్ప, సోనియా సీన, ఇంద్రావతి ఓబులేసు, సిపిఎం నాయకులు మధుసూదన్, సీనప్ప, కుమ్మరి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో
# సీఎం జగన్ పాలన

### - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్వతంత్ర భారతా వనిలో మత, వర్ణ, జాతి వివక్షత లేకుండా అందరూ సమభావ నతో జీవించాలని, వెనుకబడ్డ అన్ని వర్గాలకు రాజ్యాధి కారంలో సామాజిక న్యాయం లభించాలని, ఉన్నత లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకల్పన చేశారని, వారి ఆశయాల స్ఫూర్తి తో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తు న్నా రని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండప ఆవరణలో అంబేద్కర్ జయంతి, గిరిజనుల ఆత్మీయ సమావేశంకు ధర్మ వరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. అంబే ద్కర్ ఆశయాల సాధ న అంటూ ప్రతిపక్షాలు పత్రికలకు ప్రకటనలు ఇస్తున్న ఆచరణలో అమలు చేయడం లేద న్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రథ మంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో ఒక గిరిజనునికి స్థానం కల్పించడం జరిగిం దన్నారు. అలాగే అన్ని దేవాలయాల పాలక మండలలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించడం జరిగిం దన్నారు. నవ సమాజ నిర్మాణానికి అడుగులు వేస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా నిలుద్దాం అన్నారు, జగన్మో హన్ రెడ్డి పాలనలో మూడు లక్షల ఎకరా లకు పైగా గిరిజనులకు సాగుహక్కులు కల్పిం చారన్నారు. గిరిజన సమాజ్ అభివృద్ధికి చేతనిచ్చిన వైకాపాకు అండగా ఉంటామని తెలిపారు. జిల్లా వైకాపా ఎస్టీ సెల్ ఉపా ధ్యక్షులు తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్, జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్, అధికార ప్రతినిధి కేపీ కు ల్లా యప్ప నాయక్, రాందాస్ నాయక్, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీ కాలువ పనులు ఆపింది వైసీపీ ప్రభుత్వం

### ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

**13న పోలింగ్ బూత్‌లో బటన్ నొక్కి గెలుపునకు కారకులవ్వండి**

**యాదవుల ఐక్యత చూస్తుంటే టీడీపీ గెలుపు ఖాయం**

**వైసీపీ మంత్రి ఇసుక దోపిడీ చేసి తన సీటు మార్చుకుంది**

**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

**ఎమ్మెల్యే అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలిపిన యాదవ సోదరులు**





**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద యాదవ సోదరుల ఆత్మీయ సమావేశానికి వేలాదిగా యాదవ సోదర, సోదరీమణులు తరలివచ్చారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథులుగా కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు కుబేర్ యాదవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. యాదవుల ఐక్యత చూస్తుంటే తెలుగుదేశం పార్టీ గెలుపు తధ్యమనిపిస్తోంది. ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న ఉషా శ్రీ చరణ్ ఎవరైతే ఏదైనా అడిగితే సొంత పార్టీ వారిపైనే కేసులు పెట్టించిన ఘనత ఆమెది. ఇసుకను ప్రతి రోజు వందల కొద్దీ లారీలతో తరలించి దోపిడీ చేసి సొమ్ము చేసుకుంది. ఇక్కడ ఉంటే ఘోరంగ ఓటమి తప్పదని బావించి పెనుగొండకు తన సీటు మార్చుకుంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల సమస్యలు పరిస్కరిస్తారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఉన్న నాలుగున్నరెళ్లలో రైతులకు డ్రిప్పు, స్పింక్లర్లు కూడా ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేశారు. చెరువులకు నీళ్లు వస్తే రైతులు మంచి పంటలు పండించి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటారు. ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మీలో ఒకడిగా ఉండటానికే వచ్చా అంతే తప్ప అవినీతి చేయడానికి రాలేదు, మే 13వ తేదీ పోలింగ్ బూత్ లో బటన్ నొక్కి తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం కారకులవ్వాలని, బీటీపీ కాలువకు చంద్రబాబు నాయుడు గారు కాలువకు భూమి పూజ చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనులు ఆపింది. అంతే కాకుండా కనీసం రైతులకు పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఎపిఐఐసి తీసుకున్న భూమిలో కొన్ని పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి కలిస్తామని, ఈ ప్రాంతంలో కచ్చితంగా నర్సింగ్ కళాశాల తెచ్చి ఆడపిల్లలు చదువుకు మరింత అవకాశం కల్పిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల కల్యాణమంటాంపం నిర్మాణానికి రెండేకరాలు కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ప్రతి మండల కేంద్రంలోనూ శ్రీ కృష్ణ మందిరాల ఏర్పాటుకు కృషిచేస్తాం, స్వచ్ఛమైన తాగునీటిని గ్రామాల్లో ప్రతి ఇంటికి అందించి వారికి సమస్య లేకుండా చేస్తా, నాయకులు నా చుట్టూ తిరగాల్సిన పనిలేదు, కార్యకర్తల అవసరలు నేరుగా వచ్చి చెప్పి పరిష్కరించుకోవచ్చు, నా చుట్టు తిరిగే నాయకులను నేనే పక్కన పెడతా, ఇవన్నీ చేయాలంటే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సోదరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి..

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పామిడిలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని సరస్వతీ విద్యామందిరం వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎద్దులపల్లి రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నినదించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కరన్నారు. ఆయన రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సంక్షేమ ఫలాలు, రాజ్యాధికారం అందిందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి యువత నడుంబిగించాలన్నారు. దేశాభివృద్ధికి, దేశ దిశా నిర్దేశంకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటుపడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల పోటీపై అభిప్రాయ సేకరణ?



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీపై ఆయన అభిమానులు ప్రజాభిప్రా య సేకరణలో మునిగి తేలుతు న్నారు.నియోజకవర్గంలోని పట్టణ మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లోకి వెళ్లి 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏమేమి చేశారు. ఆయన ఐదేళ్ల పాలనపై నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. రచ్చబండ వద్ద వృద్ధులు యువతీ యువకులతో పాటు ప్రధానంగా మహిళలను సైతం ఇంటింటికి వెళ్లి గోనుగుంట్ల సూర్యనారాయణ ఆయా గ్రామాలకు చేసిన సేవ కార్యక్రమాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల అభిమానులు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఏం మారుమూల ప్రాంతానికి వెళ్ళిన మా అధినేత గోనుగుంట్ల సూర్యనారాయణ చేసిన సేవలను మరిచిపోలేమని ఆయా గ్రామాలకు అవసరమయ్యే సౌకర్యాలు కల్పించాలని ప్రజల నుంచి వ్యక్తం అవుతుండడం తమకి ఎంతో ఆనందంగా ఉందన్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణ పోటీ చేస్తే ఇండిపెండెంట్గా నైనా గెలిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రజలు కోరుకుం టున్నారని ఆయన అభిమానులు దేవేంద్ర నాథ్ రెడ్డి చిలకం సూర్యనారాయణ రెడ్డి గంధం నేని నారాయణస్వామి డిష్ రాజు నబి రసూల్ తదితరులు పేర్కొన్నారు.

# జగన్‌పై దాడి దుర్మార్గం

## – జేసిఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై జరిగిన దాడి దుర్మార్గమని జిల్లా జెసిఎస్ కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో ప్రతిపక్షాలకు చెందిన అల్లరి మూకలు రాష్ట్ర ముఖ్యమంత్రిని రాయితో దాడి చేయడం ప్రజాస్వామ్యంలో ఓ చీకటి దినమని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పై దాడి చేసి ఆయనను గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేసి తగిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక నీచాతి నీచమైన దిగజారుడు రాజకీయాలకు ప్రతిపక్ష పార్టీలు దిగజారాయని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించి వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని అక్కసుతోనే ఇలాంటి దిగజారుడు వ్యవహారానికి తెర లేపారని ఆయన ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీల తీరు ముందు నుంచే ప్రభుత్వంపై తన అక్కన వెళ్లగట్టుకోవడం ప్రజలలో అభద్రతను సృష్టించడం వారికి ఆనవాయితీగా మారిందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఇలాంటి దుర్మార్గపు పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భయపడరని ప్రజలకు మంచి చేసేందుకు ఎంత దూరమైనా వెళ్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు తమ నీచమైన రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు.

# జగనన్నపై దాడి పిరికిపంద చర్య

## – వైఎస్ఆర్సిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై రాళ్ల దాడి దారుణమని, ఈ ఘటనను రాష్ట్ర ప్రజలందరూ ఖండిస్తున్నారని, ఈ రాళ్ల దాడి పిరికి పందల చర్య వైఎస్ ఆర్సిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం కదిరి వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రాయి కొంచెం పక్కకు తగిలి ఉంటే ప్రాణానికే ప్రమా దం జరిగేదని, కొంచెం కిందకు తగిలిఉంటే ఏకంగా కన్ను పో యేదన్నారు. ఈ ఘట నలో వెల్లంపల్లి శ్రీనివా స్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఎయిర్ గన్ లాంటి దానితో దాడి చేసినట్లు అను మానంగా ఉంది. చేతి తో విసిరి ఉంటే ఇంత బలంగా తగలద న్నారు. ఇది ఆకతాయిలు చేసిన పని కాదు.. పక్కా ప్లాన్‌తో చేశారు. ప్రధానితో సహా రాజకీయాలకు అతీతంగా ముక్తకం ఠంతో ఖండించారు. టీడీపీ నేతలు దీనిని నటన అంటూ మూర?ం గా మాట్లాడుతు న్నారు. విలేక రుల సమావేశంలో కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైఎస్ ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషా, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వైకాపా నాయకులు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం హైదరాబాదులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి,పుట్టపర్తి టిడిపి అభ్యర్థి పల్లె సింధూర ఆధ్వర్యంలో నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నియోజకవర్గానికి చెందిన వైకాపా ముఖ్య నాయకులు న్యాయవాది రాజశేఖర్, వీరనారాయణ, వెంకటేష్, నాగరాజు, రామ్మోహన్ తో పాటు పెద్ద సంఖ్యలో వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి నారా లోకేష్ కండువాళ్ళ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తచెరువు మండలంలోని తలమర్ల సర్పంచ్ బిల్లే రత్నం తో పాటు ఇరగంపల్లి మాజీ సర్పంచ్ ఆదినారాయణ, అమడుగూరు మండలానికి చెందిన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నాగరాజు, కొత్తచెరువు మండలానికి చెందిన ఉపసర్పంచ్ నరసింహులు తో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పుట్టపర్తి వైకాపా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అరాచకాలు, దౌర్జన్యాలు తట్టుకోలేక తాము పార్టీని వీడుతున్నట్టు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# మరోసారి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి



**అగళి మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మడకశిర నియోజక వర్గ వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప, పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను అధిక మెజారిటీ తో గెలిపించాలని నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ అనంతరాజు, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్, నాయకులు జి బి శివకుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నందరాజన పల్లి గ్రామంలో ఆదివారం కరియమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇరిగేపల్లి, మధూడి, ఆలూడి పంచాయతీలో ఆదివారం ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, మహిళా సాధికారత, రైతు సాధికారత, పిల్లలకు నాణ్యమైన విద్య, పేదలకు మెరుగైన వైద్యం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజలందరూ 2024 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వానికి అండగా నిలిచి, ఈరలక్కప్పని ఎమ్మెల్యే గా, శాంతమ్మ ని యంపిగా గెలిపించి, జగనన్ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలందరికీ పిలుపునిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ జడ్పిటిసి అనంతరాజు, గుడిబండ జడ్పీటీసీ భూతరాజు,ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత రాజు,రాష్ట్ర వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ నళిని రంగే గౌడ్, కన్వీనర్లు స్టూడియో శ్రీనివాస్, నరసింహారెడ్డి, డిఎల్ యాం జరేగౌడ్, రోళ్ల మాజీ కన్వీనర్ తిమ్మప్ప నాయకులు శివకుమార్, రవి శేఖర్ రెడ్డి, పాళ్యం రామన్న, బోజే గౌడ,సర్పంచ్ శివకుమార్ హర్షవర్ధన్ రెడ్డి, నాగ రాజు, షమీ ఉల్లా, గ్రీన్ భారత్ నియోజక వర్గ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు మండల జెసిఎస్ కన్వీనర్ శివన్న, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌పై దాడి దుర్మార్గం

## – వైసిపి నాయకులు రాస్తారోకో..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విజయవాడలో రాయితో దాడి చేయ డం దుర్మార్గపు చర్య గా నాయకులు ఖండిం చారు. దాడి చేసిన అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేసి, శిక్షించాలని వైకాపా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆది వారం మండల కేంద్రంలోని బస్టాండ్ నందు నిరసన చేప ట్టారు. ముఖ్యమంత్రి సిద్ధం సభలో పాల్గొని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంటే, ఆయనకు ప్రజల నుండి వచ్చే, స్పందన చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ఆయనపై దాడి చేయడం, దుర్మా ర్గపు చర్య అని వారు ప్రశ్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతం త్రాలు, చేసిన రాష్ట్ర ప్రజలు జగన్ వైపే ఉన్నారని నాయకులు తెలిపారు. భవిష్యత్తు లో ఇలాంటి భౌతిక తాడులకు దిగితే, వారికి తగిన బుద్ధి చెబుతామని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో, కన్వీనర్ రాజు నాయు డు, మార్కెట్ యార్డ్ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, సర్పం చుల సంఘం అధ్యక్షు డు జగన్మోహన్ చౌదరి, లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, హరినాథ్ రెడ్డి, రామంజి, ఆటో రమణ, వీరప్ప, రమేష్ నాయక్, సూరి, శివరాంరెడ్డి, ఆనంద రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతి మహిళను

# గృహలక్ష్మిని చేస్తా

**- సత్య కుమార్ యాదవ్**

**బత్తలపల్లి మేజర్ న్యూస్**: సొంత ఇల్లు లేని మహిళలకు ఉచితంగా ఇంటిని నిర్మించి గృహలక్ష్మిగా చేస్తానని ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి వై. సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బత్తలపల్లి మండలంలోని ఎర్రాయపల్లి, సంజీవపురం ఈదుల ముష్టూరు, రాఘవంపల్లి, లింగారెడ్డిపల్లి వెంకట గారి పల్లి అనంతసాగరం , ఎం.చెర్లో పల్లి, మాళ్యవంతం, గ్రామాల్లో ఆదివారం సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయించడంతోపాటు పక్కా గృహాలను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తమ గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉందని, గ్రామస్తులు సత్య కుమార్ ఎదుట వాపోయారు. ఈదుల ముష్టూరులో గత టిడిపి ప్రభుత్వంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించారని, అయితే వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నీటి కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల నీటి ట్యాంకు నిరుపయోగంగా మారిందని మహిళలు చెప్పారు. దీనిపై సత్య కుమార్ స్పందిస్తూ తాను ఎమ్మెల్యే అయిన వెంటనే ట్యాంకుకు నీటి కనెక్షన్ ఇచ్చి ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం కావాలంటే కమలం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



**బీజేపీలోకి వలసలు**

:ముదిగుబ్బ మండలంలోని బ్రహ్మ దేవరమర్రి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీలోకి చేరారు. గ్రామానికి చెందిన నంద్యాల చంద్రమోహన్, వార్డు మెంబర్ రమేష్, నాగభూషణ, చింతాకుల వెంకటనారాయణ, ఎస్ఎంసీ ఛైర్మన్ రామాంజి, వై. నాగప్పలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**వైసీపీ నుండి 60 గిరిజన కుటుంబాల చేరిక**

గిరిజన తండాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అదవి బ్రాహ్మణపల్లి తండా నుండి 60 కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీ, బీజేపీలోకి చేరారు. టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి తుమ్మల మనోహర్ నాయుడు, బీజేపీ నాయకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో వారు పార్టీలోకి చేరారు. బత్తలపల్లి మండలంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి వై సత్యకుమార్, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ లు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సైకిల్ కోసం ముమ్మర ప్రచారం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలో ఆదివారం తేదేపా ముమ్మర ప్రచారం చేశారు. స్థానిక వినాయకనగర్ లో తెదేపా, జనసేన, బిజేపి ఉమ్మడి పార్టీల అభ్యర్థిని సవిత తరుపున ఓటు అభ్యర్థించారు. నాయకులు ఆదివారం ఉదయం నుండి ప్రతి ఇంటికి వెళ్ళి తేదేపా సూపర్ 6గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నీరుగంటి చంద్ర, దండోర కిష్టప్ప, తూముకుంట వెంకటరాముడు, హరినాథ్, జనసేన అధ్యక్షుడు జబీ, చంద్రా, వడ్డీ సురి, వడ్డే మోహన, రామాం జి, కొలిమి గోపి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండల కేంద్రం లోని వైఎస్ఆర్సిపి నాయకులు అంబే ద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిం చడం జరిగింది.



ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం. జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని అంబేద్కర్ భారతదేశంలోని ప్రతి పౌరునికి ప్రతి జీవికి స్వేచ్ఛ సమానత్వం కోసం లౌకికవాదం కోసం కృషి చేశారని అలాంటి మహనీయుడు యొక్క ఆశయాల కోసం నేటి యువత పాటుపడాలని ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జడ్పిటిసి శ్రీరాములు, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, పరిగి సర్పంచ్ భర్త లక్ష్మి శివ శంకర్, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవిందప్ప, మరియు సింగారెడ్డి, ఎస్సీ సెల్ శంకరప్ప, శాసనకోట రామంజి, మున్నా, రామంజి, నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-పలువురికి 'విశ్వ విజ్ఞాన్ దివాస్' పురస్కారాలు అందజేత**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ నందు ప్రపంచమేధావి భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు పట్టణ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నేడు ప్రపంచ దేశాలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని 'విశ్వ విజ్ఞాన్ దివాస్' దినంగా జరుపుకుంటున్నందుకు పట్టభద్రులైన వారికిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ విజ్ఞాన్ దివాష్ పురస్కారాలను (జ్ఞాపికలను) అందజేశారు. పురస్కార గ్రహీతలు కుమారి ఇ శ్రావణి, హెచ్ హరీష్, ఎం.రమేష్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, బక్షంపల్లి రామకృష్ణ, ఎంఇఎఫ్ ఎం శ్రీనివాసులు. ఈశ్వర్, పోతులయ్య, ఎల్ఐసి రమణ కలరు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పట్టణ దళిత సంఘాల నాయకులు టి రామాంజనేయులు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి, ఎం. పెద్దన్న కోనాపురం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం సుధాకర్ (శెట్టిపల్లి) ఎమ్మార్పీఎస్ నాయకులు ఏనుముల రామకృష్ణ, బీరువాలు రామాంజనేయులు, పెనుకొండ నరసింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెనుకొండ నగర పంచాయతీ గౌతమ్ ప్రసాద్, కౌన్సిలర్ శేషాద్రి, మారుతి, హరిపురం నరసింహులు, హెచ్ నారాయణ, రామాంజి, గోపాల్, అదేవిధంగా అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కౌన్సిల్ వారు పాల్గొన్నారు.

## ప్రజాదరణ ఓర్వలేకనే దాడి..

**-కూటమి కుట్రపై విచారణ జరపాలి**

**-మంత్రి ఉషాశ్రీ చరణ్**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నే టీడీపీ నేతలు దాడులకు తెగబడు తున్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీ చరణ్ తెలిపారు.



మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా వైఎస్ జగన్ పై టీడీపీ నేతలు దాడి చేసి గాయపరచడం తగదన్నారు. ప్రజా క్షేత్రంలో గెలవమన్న భయంతోనే కూటమి నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజా క్షేత్రంలో ఓటమి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెంకట రత్నం, అశోక్, వేణు, నారాయణ రెడ్డి, రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత జయంతి

**రామగిరి మేజర్ న్యూస్**: ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను రామగిరి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలా భిషేకాన్ని నిర్వహించారు. అలాగే మండ లంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం



నందు కూడా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక గొప్ప మానవతావాది మహోన్నత విద్యావేత్త మేధావిఅని వారు కొనియాడారు . ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి సుబ్బరాయుడు రాప్తాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డి పోతన్న రమణ ఎమ్మార్పీఎస్ నాయకులు తిప్పన్న ,నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, గుర్రం శ్రీనివాసులు ,మండల రైతు సంఘం అధ్యక్షుడు పూజారి అక్కులప్ప, క్రాంతి ,రవి, బట్టల ముత్యాలప్ప ,గొల్ల నరసయ్య ,ఈడిగ కిష్ట తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 133 జయంతి వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి జయంతిని పురస్కరించుకొని అన్ని రాజకీయ ప్రజా సంఘాలు ధర్మవరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాలకి పూల మాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వ



హించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ఉమ్మడి బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్, బీఎస్పీ నాయకులు సాకే విజయ్ కుమార్, వైసిపి నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల కోసం పాటుపడ్డారని వారు తెలిపారు. టిడిపి నాయకులు కమతం కాటమయ్య, భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, పురుషోత్తం గౌడ్ బిజెపి నాయకులు జింక చంద్రశేఖర్ ఓబులేసు, జన సంఘమ్ రాష్ట్రా ఇంచార్జ్ రామ్ ప్రసాద్, అధికార ప్రతినిధి మేకల రమేష్ జిల్లా నాయకులు దుదే జయరాములు, నరసింహులు అశోక్ కుమార్ బీఎస్పీ నాయకులు. సాకే విజయ్ హరీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

**రొద్దం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీల అధ్యక్షుడు ఈ చిన్నప్పయ్య, అధికార



ప్రతినిధి రొద్దంనరసింహులు, మండల కన్వీనర్ నరహరి, సీనియర్ నాయకులు, మాధవ నాయుడు, చంద్రమౌళి, జివిపి నాయుడు, మాజీ సర్పంచ్ అశ్వత్థ నారాయణ, కొట్టాల శ్రీనాథ్, పుల్లప్ప చౌదరి, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో అధికారి హెచ్ నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పరిగి, మేజర్ న్యూస్ :**

పరిగి మండలం కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయ ంతి సందర్భంగా టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఆ మహనీ యునికి ఘన నివాళు లర్పించి విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.



వారు మాట్లాడుతూ 'నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వసమా నత్వా నికి కృషిచేసిన కారణజన్ముడు బాబా సాహెబ్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి. ఆర్.అం బేద్కర్ 133 వ జయం తిని పురస్కరిం చుకొని కదిరి టిడిపి, జనసేన,బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా నేడు బడుగు బలహీన వర్గాలు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు , విశ్వనాథ్, రఘు నాథ్, ఎమ్మా ర్పీఎస్ ఆంజనేయులు గంగాధర్ లక్ష్మణ్, రామాంజనేయులు, తిరుపాల్, గంగాద్రి కళ్యాణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని అంబేద్కర్ కూడలి యం దు ఘనంగా అంబేద్కర్ జయం తోత్సవాన్ని జరిపారు. యుటి ఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శు లు తాహేర్ వలి, సుబ్బా రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆజం భాష, సునీల్ కుమార్ , మల్లి కార్జున ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రపంచంలోనే ప్రతి పౌరుడికి ఆదర్శ మని, అంబేద్కర్ గారి అడుగుజాడలలో పయనిస్తే అభివృద్ధి జరుగుతుందని, భారతదేశం రాజ్యాం గం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని, అంబేద్కర్ ఓటు హక్కుఅనే ప్రధాన బ్రహ్మాస్త్రాన్ని ప్రజలకు అందించా రని, ఈ అస్త్రం ద్వారా ప్రజలు దేశ, ప్రజల అభివృద్ధి కొరకు పాటు పడే నాయకులని ఎన్నుకోవాలని తెలియజేశారు. ఇటీవల రాజ్యాంగాన్ని మార్పు చేస్తామని కొంతమంది కుహనా రాజకీయ నాయకులు చెబుతున్నారని అటు వంటి వారికి భారతదేశ ప్రజలు ఐకమత్యంగా బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా తెలియజే శారు. ఈ కార్యక్రమం లో కదిరి 10 మంద లాలు యుటిఎఫ్ నాయకులు గౌస్ ఖాన్, ఆనంద్, మహబూబ్ బాషా, రవి వర్ధన్ రెడ్డి , మధుసూదన్, నజీర్ భాష , బ్రహ్మేంద్ర, మనోహర, కాజా మొయినద్దీన్, అయూబ్ , భాష, అనిల్ నాయక్, నాగరాజు, హనీఫ్, ప్రసాద్ , రంప్రసాద్ నాయక్, ఖాదర్ భాష, బాలాజీ నాయక్, ఫైరోజ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై దాడిని ఖండించిన వైసీపీ నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ : మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దుం దగులు రాయితో దాడి చేయడంపై వైయస్ఆర్పీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇది పిరికిపంద జరిగా అభివర్ణించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైసిపి నాయకులు సాదత్ అలీఖాన్, మాజీ సమన్వయకర్త మాట్లాడుతూ ఎస్ ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న బస్సు యాత్రకు ప్రజల నుంచి విపరీతమైన స్పందన లభిస్తుందని చూసి దీన్ని ఓర్వలేక రాయితో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్ర లు పన్నినా వచ్చే ఎన్ని కల్లో మళ్లీ వైసీపీ ప్రభంజనం సృష్టిస్తుం దని పేర్కొన్నారు. సమావేశంలో న్యాయవాది ఎస్ఎండి పైజు ల్లా, నాయకులు ఫైజ్ ఖాన్, చాంద్ భాషా, ఇమ్రాన్, షాకిర్, అలీ ఖాన్, కె ఎస్ షాకీర్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో పయనిద్దాం

మడకశిర మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో నేటి సమాజం పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నియోజకవర్గ సమన్వ యకర్త గుండుమల తిప్పేస్వా మి పేర్కొన్నారుపేర్కొన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించు కొని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షత రహిత సమాజం కోసం, రాజ్యాంగాన్ని పరిరక్షిం చుకోవడమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన ఘన నివాళి అని పేర్కొన్నారు.వివక్షత రూపలను ఎదుర్కొని, విజ్ఞా నిగా దేశ ఆదర్శ వేత్తగా నిలి చిన మహోన్నతుడు అంబే ద్కర్డని ఆయన కితాబు నిచ్చారు . అంతేకాకుండా స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి న్యాయ శాఖ మంత్రి గా, భారతరత్న గ్రహీతగా, భారత రాజ్యాంగ నిర్మాత నిలిచారని కొనియాడారు. జయంతి వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు మనో హర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు భక్తర్, కౌన్సి లర్ ఉమా శంకర్, రమేష్, బుల్లెట్ శంకర్, మంజు, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ మీద దాడి కాదు.. ఇది రాష్ట్ర ప్రజల మీద జరిగిన దాడి

**– వైకాపా నేతలు అభ్యర్థి ఈరలక్కప్ప, రవి శేఖర్ రెడ్డి**



మడకశిర మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి మీద జరిగిన దాడి రాష్ట్ర ప్రజల మీద జరిగిన దాడిగా వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి అభి వర్ణించా రు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తొలుత ఘనం గా వైకాపా నేతలు నివాళు లర్పించారు. అనంతరం జగన్ మీద జరిగిన దాడిని వైకాపా అభ్యర్థి ఈర లక్కప్ప , సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి లు తీవ్రంగా ఖండించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జండాలు జతకట్టినా, నేడు ఒకే ఒక్కడు జనంలోకి వచ్చినా జగన్ కు వచ్చిన జనాదరణ తగ్గకపోవడంతో ఓర్వలేకుండా చంద్రబాబు నాయుడు ఆఖరి అస్త్రంగా హింసకు తెర లేపారన్నారు. పేదల పక్షాన నిలబడే ఏ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో ఉండకూడదన్న అక్కసుతో గూండాలు, రౌడీలు, దోపిడీదారులే ఉండాలన్న భావంతోనే జగన్మోహన్ రెడ్డి పై రెండవ సారి దాడికి పాల్పడ్డారని విమర్శలు గుప్పించారు. టిడిపి వారు జగన్ మీద దాడి చేశాం అనుకుంటు న్నారు కానీ ఇది ప్రజల మీద జరిగిన దాడిగా వైకాపా నేతలు భావిస్తున్నారని వారు పేర్కొన్నారు.ఇలాంటిహింసకు మరొక్క మారు పాల్పడి తే ఈ రాష్ట్ర ప్రజలే తిరగబడి మిమ్మల్ని తరిమికొట్టేపరిస్థితి వస్తుందనివారుపేర్కొన్నారు.మీరు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే కొద్దీ జగన్మోహన్ రెడ్డి మీద ప్రజాభిమానం పెరుగు తుందే తప్ప తరగదు అన్న విషయాన్నిగ్రహించాలన్నారు. మీరు ఇప్పటికే ఒక నిర్ణయాని కి వచ్చారు ఓడిపోతామన్న అభద్రతా భావంతోనే బస్సు యాత్రను భగ్నం చేయాలని కుట్ర పన్నుతున్నారని మండి పడ్డారు.కానీ దీనివల్ల జగన్ అభిమానులు సైన్యం లాగా కదిలి వస్తారని పేర్కొంటునే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవడానికి ఉద్యుక్తులు అవుతారని ధీమా వ్యక్తం చేశారు.ఇలాంటి పిరికి చర్యలకు వెనుకంజు వేయరు అన్న విషయాన్ని మీరు గ్రహించాలని వారు హితువు పలికారు.ఇప్పటికైనా హింసా మార్గాన్ని వీడికపోతే మీరు రాష్ట్రంలో ఎక్కడ తిరగకుం డా జగన్ సైన్యం అడ్డుపడు తుందని కూడా హెచ్చరిస్తు న్నామన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి నర్సేగౌడ్, రాష్ట్ర కార్యద ర్శిగోవర్ధన్ రెడ్డి,రంగే గౌడు, జడ్పిటిసిలు అనంతరాజు, మూర్తి , శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఆది వారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాయడం వల్లే, సమా జంలో అణగారిన వర్గాల వారు స్వేచ్ఛగా, సమానంగా అన్ని రంగాలలో ముందు కెళ్తున్నారని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరూ ఆయ న పూర్తిని మరవ రాదని పలువురు ఆయన గురించి ప్రశంసించారు. అంబేద్కర్ జయంతి రోజున ఒక వేడుకల జరుపుకోవాలని పలు వురు మేధావులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, రమణ, భావన, ఎర్రదొడ్డప్ప, శ్రీనివా సులు, అక్కులప్ప, ఆదినారాయణ నాయక్, రామకృష్ణతో పాటు ఉపాధ్యా యులు బాబు నాయక్, గౌసులాజం, రమణ నాయక్, పీట్ల సుధా కర్, చాంద్ బాషా, కుళ్లాయప్ప, నర్సింలు, రామంజి, అంజనప్ప, రాము, లక్ష్మీపతి, తో పాటు పలువురు దళితులు, ప్రజా స్వామ్యక వాదులు పాల్గొన్నారు. అలాగే కొండగమర్ల లో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపు కున్నారు. ఆయన చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో, దళిత నాయ కులు రామాంజి, గంగాద్రి, ఆర్ఎంపీ జాకీర్, శివారెడ్డి, శ్రీనివాసులు, సురేష్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**– కదిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**





తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లో దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్క రణ ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య, తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి, బెంగళూరు రియల్ ఎస్టేటర్ పాలెం సుధా కర, కొమ్ము సంపత్ కుమార్ తో పాటు మరి కొంతమంది ప్రముఖులు పాల్గొ న్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా విగ్రహ దాత సరోజమ్మ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులతో విగ్రహా విష్కరణ గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు అనగారి పోకూడదని ఉద్దేశ్యముతో రాజ్యాం గంలో పొందపరచ డం జరిగిందన్నారు. అలాంటి మహానుభా వుడు పుట్టడం మనకు గర్వకారణమన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు కూడా నడవాలని కోరారు. అనంతరం పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా ఇప్పటికి ఎస్సీ ఎస్టీ అనుగారిన వర్గాలు ఊరు చివరలో కాకుండా ఊరు నడిబొడ్డుల లో భవనాలు నిర్మిం చుకునే స్థాయికి ఎదిగి నప్పుడే అంబేద్కర్ ఆశయాలను నిజంగా మనము ఆచరించిన ట్లున్నారు. ఈ కార్య క్రమంలో సభ నిర్వా హకులు నారాయణ ప్ప, విజయ కుమార్, సూర్యనారాయణ, దళిత నాయకులు తోపు పారేసు, చిన్న ప్ప, చంద్రప్ప, రమణ, రామకృష్ణ, శ్రీనివా సులు, ఓబులేసు తెదేపా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాజీ మండల అధ్య క్షుడు శంకర్ నాయు డు, తెలుగు యూత్ అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున, మహిళా అధ్యక్షురా లు తోట సరోజమ్మ, ముర ళి స్వామి, సోంపాలెం నాగభూషణ, దేశాయ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు, మాజీ ఎంపీటీసీలు మహబూబ్ బాషా, బాలప్ప, శ్రీరాములు నాయక్, వార్డు నెంబర్ దాము, మీరాశి వేమ, నారాయణ, ప్రసాద్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పులి కంటి నరసింహులు, మైనార్టీ నాయకులు రెడ్డి ఖాన్, లాలూసాబ్, ఫకీర్ సాబ్, నాగిరెడ్డి, కృష్ణప్ప, నారాయణ స్వామి, చెన్నప్ప, జనసేన నాయకులు అమర్ కార్తికేయ, నవీన్, తెలుగుదేశం నాయ కులు చంద్రప్ప, బొట్టు రమణ, ఓబులేసు, యూత్ నాయకులు రామాను జులు రెడ్డి, తోట కిషోర్, ప్రసాద్, శ్రీని వాసులు, వడ్డెర సంఘం నాయకులు రమణ, క్రిష్టప్ప, అయ్యప్ప ,వెంకటేశు, హనుమంతు, రమేష్, నరసింహులు, రమ ణ, దళిత నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# గుమ్మనూరుకా నోట్.. వైవీఆర్‌కు ఓట్.!

## – గుమ్మనూరు సొమ్ము మనదే – ఓటుతోనే మనందరి భవిష్యత్తులు బాగుపడుతాయి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** గుమ్మనూరు నోట్.. వైవీఆర్ కు ఓటు అని గుంతకల్లు శాసన సభ్యులు వై వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణం లోని షాదీఖానాలో ఆదివారం ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో బీసీ కోటాలో మంత్రి పదవిని అడ్డుపెట్టుకొన్న గుమ్మనూ రు జయరాం ఐదేళ్లు ఎన్నో దందాలు, అక్రమ సంపాదనకు పాల్పడ్డాడన్నారు. అసలు ఆయన అనంతపురం జిల్లా ఈ నియోజకవర్గ వ్యక్తి కాదని అక్కడ అక్రమ సంపాదనతో సంపాదించిన డబ్బం తా. ఆ సొమ్ముతోనే అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం టీడీపీ టికెట్ పొందారన్నారు. ఈ నియోజకవర్గంలో రూ. 40 కోట్లు ఖర్చు పెట్టి రూ.400 కోట్లు సంపాదించాలని భావిస్తున్నార న్నారు. గుమ్మ నూరు సోదరులు సంపాదించింది ప్రజల సొమ్మేనని, వారు ఓటుకు నోట్లు పంచితే ఆ నోట్లు సంతోషంగా తీసుకొని పామిడిని అభివృద్ధి చేసిన వైవీఆర కు ఓట్లు వేయాలని కోరారు. పామిడిని నగర పంచాయతీ పేరుతో ప్రజలపై గత పాలకులు పేద మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారం మోపి అందినకాడికి దోచుకున్నారన్నారు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు పామిడిని



గ్రామ పంచాయతీగా మార్చి ఇంటి పన్నులను దాదాపు 75 శాతం తగ్గించామ న్నారు. అలాగే మున్సిపాలిటీగా ఉన్న నాలుగేళ్ల ఇంటి పన్నును రద్దు చేశామని తెలిపారు. అలాగే పట్టణంలో అన్ని అధునాతన వసతులతో కూడిన ప్రభుత్వాసుపత్రిని నిర్మించామన్నారు. ఆధునిక పరికరాలు, ఎంతోమంది వైద్యులతో పేదప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ప్రశాంతంగా ఉంటుందన్నారు. గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయించగానే అల్లరిమూకల ఆగడాలు హద్దు మీరుతున్నాయ న్నారు. ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం నేర్పాలని ఆయన తెలిపారు. ఫ్యాన్ లేకపోతే నిమిషం ఉండలేమన్నారు. అలాంటి ఫ్యాన్ గుర్తును గెలిపిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. అనంతరం పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు వైసీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెమ్మక చెన్నకేశవరెడ్డి, జోజోడే కుమార్, ఫరి యాద్, రజాక్, నాగేశ్వరరెడ్డి, అన్వర్, సాధిక్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

# పరిటాల శ్రీరాములు, పరిటాల రవి హయాం నుంచి మీరే అండగా ఉన్నారు..





- కలసి పని చెద్దాం.. భారీ మెజార్టీ సాధిద్దాం..
- ఆత్మీయ సమావేశంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు
- నసనకోట, మాదాపురం పంచాయతీ నాయకులతో సమావేశం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** కీ శే పరిటాల శ్రీరాములు, దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర హయాం నుంచి మీరే మాకు అండగా ఉన్నారు.. మీరే నడిపిస్తున్నారు.. ఈ ఎన్నికల్లో కూడా పార్టీ గెలుపు కోసం పని చేద్దామని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తన నివాసంలో నసనకోట, మాదాపురం పంచాయతీలకు సంబంధించిన 9గ్రామాల టీడీపీ నాయకులతో వారు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల ప్రచారం తదితర అంశాల మీద చర్చించారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో పెద్దలు పరిటాల శ్రీరాములు, పరిటాల రవి గార్లు ఉన్నప్పుడు కూడా మీరే ముందు నడిపించే వారని.. ఇప్పుడు కూడా ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డి సానుభూతి మాటలు, దొంగ ఓట్లతో గెలిచారని.. మనకు తొలిసారి ఓటమి వచ్చిందన్నారు. అయినా ప్రజలు ఇచ్చిన తీర్పుని గౌరవించామన్నారు. ప్రజలు కూడా ఇప్పుడు తామెంతో తప్పు చేశామన్న భావనలో ఉన్నారని.. రాప్తాడులో ప్రకాష్ రెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీ మెజార్టీ సాధించే విధంగా మనం పని చేద్దామని.. ఈ 28రోజులు మనకు వేరే లక్ష్యం ఉండకూదని సూచించారు. దీనికి నాయకులు కూడా శక్తి వంచన లేకుండా పని చేస్తామని చెప్పారు.

# అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన గొప్ప వ్యక్తి

## – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు చెందిన గొప్ప వ్యక్తిని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అం బేద్కర్ 133 వ జయంతి మహోత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు చెందిన గొప్ప వ్యక్తి అని ,133వ జయంతి ఉత్సవం జరుపుకోవడం అందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంద న్నారు. దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశంగా వర్ధిల్లుతుందంటే దానికి ముఖ్యమైన వ్యక్యి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి భారత రాజ్యాంగాన్ని రక్షించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమానికి పథకాలను అందజేయడం జరుగుతుం దన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడం,తద్వారా ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో లబ్దిపొందుతున్నారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మరో 200 సంవత్సరాల వరకు అములలో వుండే విధంగా తీర్చిదిద్దా రన్నారు.భారత రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర దేశాలలో రాజ్యాంగాన్ని రచించుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో ఆశయాలను నెరవేస్తు నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, సాంఘిక సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్, డిఆర్డిఎ.పిడి నరసయ్య, పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, ఏపీఎంఐపి పిడి సుదర్శన్ రావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, మైనింగ్ శాఖ అధికారి, రామ్మోహన్, పుట్టపర్తి ప్రజా రవాణా అధికారి మధుసూదన్, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే భారతరత్న డాక్టర్ అంబేద్కర్ లక్ష్యం

- అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం
- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ అంబేద్కర్ సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహానాయకుడు అని, అంటరాని తనాన్ని అస్పృశ్యతను పారద్రోలడానికి, మహిళలు ఉన్నతంగా ఎదగడానికి, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి ఆయన మొట్టమొదటిసారిగా ప్రతిపాదించిన మహా నాయకుడు శ్రీ డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికుల కోసం పని గంటలు కేవలం ఎనిమిది గంటలు మాత్రమే ఉండాలని, చట్టం చేయించి కార్మికుల భవిష్యత్తుకు మంచి పునాది వేశారు ఉన్నారు. మహిళలు వెనుకబడిన వర్గాలు ఈరోజు రిజర్వేషన్లు పొందుతున్నారంటే అది అంబేద్కర్ యొక్క కృషికి నిదర్శనం అని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వ్యకృత్వ,చిత్ర లేఖనం పోటీలలో గెలుపొందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు డాక్టర్ నిహారిక, డాక్టర్ రోనాల్డో,డాక్టర్ మౌనిక,డాక్టర్ అమృత లక్ష్మి లకు, వైద్య విద్యార్థులు ప్రతిమ యాదవ్, శ్రీ చరిత




లకు మెడల్స్ ను, ప్రశంస పత్రాలను అందించారు.వైద్య విద్యార్థులు ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ శంకర్, అనాటమీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఉమామహేశ్వర రావు, ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మ శ్రావణి, మెన్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ చంద్ర శేఖర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు పోస్ట్ గ్రాడ్యుయేట్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# 'యువత మేలుకో.. ఉద్యోగాన్ని అందుకో'

**-పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బెంగళూరు టిడిపి ఫోరం ఐటీ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో గోరంట్ల టౌన్ లో ఆదివారం 'మంచి రోజులు వస్తున్నాయి మాదకద్రవ్యాల సరఫరా అగిపోతుంది' అనే నినాదంతో భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ర్యాలీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యువతను రాష్ట్రాన్ని ఉద్దేశించి పెనుకొండ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మాట్లాడుతూ 2024 నవశకం తెలుగువారి సొంతం కావాలని, నంబర్ వన్ గా తెలుగుజాతి ఉండాలనేదే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశమని సవితమ్మ అన్నారు. తెలుగు వారంటే గతంలో ఏపీకి మాత్రమే పరిమితం కానీ నేడు తెలుగు వారు ఏపీ, తెలంగాణలోనే కాకుండా చెన్నై, బెంగళూరు ఇలా ఏ సిటీకి వెళ్లినా మన వాళ్ల ప్రతిభ కనిపిస్తోందన్నారు. ఇది కచ్చితంగా తెలుగుదేశం పార్టీ మరియు చంద్రబాబు నాయుడు చొరవ తోనే సాధ్యమవుతోందని ఇది ఎంతో గర్వ కారణం అని అన్నారు. మన దేశంలోనే కాదు. ప్రపంచం మొత్తంలో తెలుగు వారు విస్తరిస్తున్నారు. ఏ దేశానికి వెళ్లినా ప్రముఖ స్థానాల్లో మన తెలుగు వారు ఉండటం సంతోషంగా ఉందన్నారు. అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో తెలుగువారి కీర్తి ప్రతిష్టలు నాశనం అయ్యాయని పక్క రాష్ట్రాలతో పాటు పక్క దేశాల్లో కూడా తెలుగుజాతి కీర్తి పతనమవుతోందని దీన్ని కాపాడాలంటే ఖచ్చితంగా చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి రావాలని సవితమ్మ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రానికి ఐటీ కంపెనీలు వస్తే జగన్ పరిపాలనలో మాత్రం డ్రగ్స్ పంటలు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెలుగుజాతిని యువతను ప్రజల్ని కాపాడాలంటే కచ్చితంగా 2024 లో తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీలు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని సవితమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, స్థానిక టిడిపి నేతలు మరియు యువతతో పాటు బెంగుళూరు టిడిపి ఫోరం ఐటి ప్రొఫెషనల్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి చూపు ప్రసాదించడమే రోటరీ క్లబ్ కర్తవ్యం

**- రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జయసింహ, నాగభూషణం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి చూపు ప్రసాదించడమే మా కర్తవ్యం అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ-అనంతపురం వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. శిబిరా దాతలుగా కీర్తిశేషులు దాసరి నారాయణప్ప జ్ఞాపకార్థం సతీమణి దాసరి బసమ్మ ,కోడలు, కుమారుడు దాసరి లక్ష్మీదేవమ్మ అండ్ దాసరి రామచంద్ర అండ్ సన్స్, మనవాళ్లు దాసరి అభినవశ్రీ,అభినవ శ్రీరాం, దాసరి అభినవ లక్ష్మన్ వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి 151 మంది రోగులు హాజరుకాగా, వీరందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన పిదప 111 మంది ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్కు ఎంపికైన వారందరినీ సోమవారం బెంగళూరుకు (రవాణా ఖర్చులు అండ్ ఆపరేషన్లు పూర్తి ఉచితం) పంపించి ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. దాతల సహాయ సహకారములతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలుపుతూ వారు దాతలను ఘనంగా సత్కరించారు. వీరితో పాటు బెంగళూరు కంటి వైద్యులు డాక్టర్ హేమంత్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ జనీల, శంకరా కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ శివప్రకాష్ లను కూడా ఘనంగా సత్కరించారు. నేటి ఈ శిబిరంలో రెటీనా ఫండస్ కెమెరాలతో ప్రత్యేకంగా వైద్య చికిత్సలను చేయించడం జరిగిందని తెలిపారు. కంటి నరాలు సమస్య ఉన్నవారు షుగర్ బీపీలు ఉన్నవారికి ఈ రెటీనా ఫండస్ కెమెరా చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇటువంటి పరీక్షలు ప్రైవేట్ ఆసుపత్రులలో చేయించుకోవాలంటే దాదాపు 45 వేల రూపాయలు ఖర్చవుతుందని, అటువంటి ఈ సేవా కార్యక్రమాన్ని కూడా ఉచితంగా అందించడం మాకెంతో తృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు నాగరత్న, అంబిక, రోటరీ సభ్యులు శివయ్య, కొండయ్య, రమేష్ బాబు, తిరుమల్ల దాస్, మనోహర్ గుప్త,సత్రశాల ప్రసన్నకుమార్, కృష్ణమూర్తి, టీచర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండల లోని చిన్నపల్లి, మూడిండ్లపల్లి, తిరుమల దేవరపల్లి, గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి మన ప్రాంతం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. టీడీపీ అదినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపుతాయని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి మద్దతుగా పరిగి మండల నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తా మన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. అంతేగాకుండా ప్రతి రైతుకు ఏడాదికి పెట్టుబడి ఖర్చు కింద రూ.20వేల ఆర్థిక సహాయం అందించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ విధ్వంస పాలనను అంతమొందించాలని కోరారు. పారిశ్రామికంగా ఏపీ పూర్తిగా వెనకబడిందని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకరావడంలో జగన్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. వైసీపీకి ఒక్కసారి ఓటు వేసి అన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోయారని, మరోసారి ఆ పొరపాటు చేయవద్దన్నారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి బికె అభ్యర్థిగా సవితమ్మను ఎంపీ అభ్యర్థి గా ఎమ్మెల్యే పార్థసారథిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం

**- అగ్నిమాపక అధికారి రాజు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యము అని అగ్నిమాపక అధికారి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుండి అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం కావడం జరిగిందని, 1944లో జరిగిన సంఘటన గుర్తుగా ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి రోజున అగ్ని మాపక సిబ్బందిని సమావేశపరిచి అగ్ని ప్రమాదాలలో మరణించిన వారికి గుర్తుగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ పాల్గొని కరపత్రాలను బ్రోచర్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ వారోత్సవాలు వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నూర్ భాషా దూదేకుల మద్దతు జగన్మోహన్ రెడ్డికే



**- రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్ బాజి**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజక వర్గంలో రాష్ట్ర అధ్యక్షులు మరియు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ యస్ బాజి మాట్లాడుతూ దూదేకుల గుర్తింపు ఇచ్చిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను దూదేకులోడా, పింజారి వెధవ, పింజరోడా, సగం సాయిబు, అని కించ పరిచే విధంగా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జివో మంజూరు చేసిన వ్యక్తి సిఎం అని కొనియాడారు. అలాగే గత ప్రభుత్వంలో మా విద్యార్థుల సర్టిఫికెట్లు విషయంలో హిందూ దూదేకుల అని ఇవ్వడం వలన మైనార్టీ బెనిఫిట్ లు కోల్పోతున్నారు అని ముఖ్యమంత్రి ఇండియన్ - ముస్లిం - దూదేకుల అని ఇవ్వాలని సర్క్యులర్ జారీ చేశారు అని అన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వైయస్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన లో భాగం గా శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎంపి అభ్యర్థిగా జె. శాంతమ్మని మరియు ఎంఎల్ఏ అభ్యర్థి ఉషా శ్రీ చరణ్కు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు మట్టిపాటి బాషా, రాష్ట్ర సీనియర్ నాయకులు సోమందపల్లె యుడి కుళ్లయప్ప, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మాహ బూబ్ బాషా, జిల్లా సోషల్ మీడియా గుంతకల్లు ఇంచార్జ్ బాబా పామిడి, పశ్చిమ గోదావరి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ నసీరుద్దీన్, శ్రీ సత్యసాయి జిల్లా సీనియర్ నాయకులు డా బాబు, అబ్దుల్లా, సోడాల బాబు, పెనుకొండ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పి మౌలాలి, ఖలీమ్, ఖాదర్ బాషా, బాబావలి, బాబా, మహబూబ్ బాషా, మున్నా, బాబు, షేక్షావలి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్, కమలం గుర్తులకు ఓటేసి గెలిపించండి

**-25వ వార్డులో ఇంటింటా ప్రచారం**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు అవార్డు టిడిపి ఇన్చార్జ్ ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో 25వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ టిడిపి కార్యకర్తలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపి తరఫున పోటీ చేస్తున్న సత్య కుమార్ కమలం గుర్తుకు, హిందూపురం ఎంపీ అభ్యర్థిగా టిడిపి తరఫున పోటీ చేస్తున్న పీకే పార్థసారథి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు పాటుపడాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడవాలంటే సూపర్ సిక్స్ పథకాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మహిళలకు న్యాయం జరుగుతుంది అని ముఖ్యంగా ధర్మవరం నియోజవర్గంలో ఉమ్మడి బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమారు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రం నుంచే కాకుండా కేంద్రం నుంచి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వస్తే చేనేతలకు పరిశ్రమలు తీసుకొని వచ్చి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరిచడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసుంధర దేవి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం చిలమత్తూరు గ్రామపంచాయతీ వైసీపీ జడ్పిటిసి అనూష వంద కుటుంబాలు హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి సమక్షంలో వైసీపీ వాలంటీర్లతో పాటు 100 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఆదివారం హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి సమక్షంలో టిడిపి కండువా కప్పుకుని తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఎంతో మేలు చేకూరుతుందని భావించి అలాగే హిందూపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నందమూరి బాలకృష్ణ సహకారంతోనే అభివృద్ధి జరుగుతుందని భావించి తెదేపాలోకి చేరినట్లు జెడ్పిటిసి అనూష తెలిపారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రజలకు అనేక అభివృద్ధి పనులు చేస్తామని హామీని ఇచ్చామని వాటిని నెరవేర్చలేకపోయినందుకు ప్రజలు క్షేమించాలని కోరుతూ, ఈ ప్రభుత్వంతో న్యాయం జరగదని భావించే వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు వారు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితేనే గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హిందూపురం నియోజకవర్గం పై తెదేపా జెండా ఎగరాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, హిందూపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నందమూరి బాలకృష్ణని, హిందూపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. హిందూపురం ప్రశాంతంగా ఉండాలంటే నందమూరి బాలకృష్ణను ఎమ్మెల్యేగా గెలిపించాలని వసుంధర దేవి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, సురేంద్ర, కన్వీనర్ రంగారెడ్డి, నాగరాజు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్, నరసింహారెడ్డి, కేశవ, తిప్పారెడ్డి, నందీశప్ప, రాము, శ్రీదేవి. రావిళ్ళ లక్ష్మి, నాగరాజు, ఆంజనేయులు, నాగరాజ్ స్వామి, చౌడప్ప రమణకుల్లా, అశ్వత్థాప, విశ్వనాథరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రాజు భాస్కర్, నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతి కోసం గులకరాయి డ్రామా - బి కే పార్థసారథి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సానుభూతి కోసం గులకరాయి డ్రామా అని హిందూపురం పార్లమెంటు కూటమి అభ్యర్థి బికె పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి ప్రజలకు చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేదని, అనుభవరాహిత్యం, అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ తేలేదని, ఒక్కప్రాజెక్టు పూర్తీ చెయ్యలేదన్నారు. రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇచ్చారు. గొడ్డలి వేటు, కోడికత్తి డ్రామాలు అయిపోయాయి. ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారు నాలుగు రోజుల్లో సంచలనమైన సంఘటన జరుగుతుంది, ఎన్నికల్ మూడ్ ను మార్చేస్తుందంటూ వైసీపీ నేత అవుతు శ్రీధర్ రెడ్డి చెప్పిన నాలగవ రోజే ఈ గులకరాయి సంఘటన జరగడం ఈ డ్రామాలో భాగంకాదా అని ప్రశ్నించరాఉ. రాత్రి 7 గంటల నుంచి కరెంటు తీసేయడం 8.10కి దాడి ఘటన అంటూ ప్రచారం చేయటం రాత్రి 11 గంటలకు కుటుంబ సమేతంగా ఆసుపత్రికి వెళ్లడం ఇదంతా మీ సానుభూతి నాటకాలు కాదా అని, ఘటన జరిగిన 4వ నిమిషానికే క్యాట్ బాల్తో ఉపయోగించారు అని సాక్షి, బులుగు మీడియాకు జగన్ సోషల్ మీడియాకు ఎలా తెలుసు. డ్రామా జరిగినప్పుడు చుట్టూ ఉన్నది వైసిపి కార్యకర్తలు, పోలీసులు మరి నిందితుడిని ఎందుకు పట్టుకోలేక పోయారు. మీరే చేయించుకున్న కుట్ర కాబట్టి పట్టుకోలేదు. క్యాట్ బాల్తో దాడి జరిగితే సరిగ్గా ఎలా కనుబొమ్మపై తగులుతుంది. ప్రజలు అమాయకులు కాదు. విజయవాడ సీపీ వైఫల్యమా? లేక కుట్రలో భాగస్వామ్యమా? గుర్తుతెలియని వ్యక్తి రాళు విసురుతుంటే భద్రతా వలయం ఏమైంది. విజయవాడలో సీఎం పర్యటనలో ఎందుకని 3గంటలు కరెంట్ కోత నిర్వహించారు. సీఎం పర్యటన ప్రాంతానికి కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రం ఉందా, చీకట్లో జగన్ రోడ్ కు ఎలా అనుమతించారు అని ప్రశ్నించారు. మీ డ్రామాలను ప్రజలు నమ్మే రోజులు పోయాయి మీకు గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు.

## జగన్మోహన్ రెడ్డిపై దాడిని ఖండిస్తూ నిరసన



**రొద్దం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివారం మండల కేంద్రంలో వైసిపి నాయకులు నల్ల బ్యాడ్జీలతో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విజయవాడలోని సింగ్ నగర్ వద్ద బస్సు యాత్ర కొనసాగుతుండగా జగన్మోహన్ రెడ్డి పై దాడి చేసిన అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు కుతంత్రాలు నశించాలని నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిమ్మయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, ధనుంజయ రెడ్డి, రామచంద్ర రెడ్డి,నారాయణ, అమీర్, రంగన్న, గంగాధర, శ్రీరామ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లీగల్ సెల్ అడ్వైజర్‌గా జావీద్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం శ్రీ సత్యసాయి జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ గా న్యాయవాది జావీద్ హుస్సేన్ ను నియమించారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ అందజేశారు. దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యూ.డీ కుళ్ళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై దాడి..
## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**-రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై శనివారం జరిగిన దాడిని వైయస్సార్ ఎస్ యు రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి ఆదివారం ఖండిస్తూ తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో జరుగుతున్న మేమంతా సిద్ధం బస్సుయాత్రలో సీఎం జగన్ ప్రజలకు అభివాదం చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి రాయి విసరడం జరిగింది.సీఎం జగన్ పై రాయి దాడి హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో హింసవు తావు లేదన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె వినోద్ రెడ్డి, భూపాల్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, ప్రవీణ్, ముస్తఫా పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న ఎస్సై



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని కర్ణాటక సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 380 మద్యం పాకెట్లను ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు రామగిరి ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా రామగిరి గ్రామానికి చెందిన గుజ్జల రమేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంతో తరలిస్తుండగా పట్టుబడినట్లు వారు తెలిపారు .మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకుని వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## పరిటాల సిద్ధార్థ ఆధ్వర్యంలో
## 15 కుటుంబాలు వైకాపా నుంచి టిడిపిలోకి చేరిక



**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలు ఆదివారం పరిటాల సిద్ధార్థ సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరడం జరిగింది .వారికి పార్టీ కండువాను కప్పి పరిటాల సిద్ధార్థ సాధారంగా ఆహ్వానించారు. వైసీపీ నుంచి టీడీపీకి చేరిన నాయకులు కార్యకర్తలు గూడచాల ఆరప్ప జయసుధ బాలు బాసి ముత్యాలప్ప ముత్యాలమ్మ బేల్దారి శ్రీరాములు కృప ఆదినారాయణ వడ్డీ ఆంజనేయులు వడ్డీ తిమ్మయ్య బాసి సోమప్ప టైలర్ ఆనంద్ బలిజ గంగిరెడ్డి తదితరులు స్థానిక పంచాయతీ మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల రాజ్యం జగనన్నతోనే సాధ్యం

**-రెడ్డిచెరువుపల్లి పంచాయతీలో మంత్రి ఉషాశ్రీచరణ్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 2024 ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని రెడ్డిచెరువుపల్లి పంచాయితీలో ఎన్నికల ప్రచారంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్, హిందూపురం పార్లమెంటు ఎంపీ అభ్యర్థి శ్రీమతి బోయ శాంతమ్మ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదిగో తమ్ముడూ, అన్నా, అక్కా మన గుర్తు ఫ్యాను గుర్తమ్మా,ఇదిగో అవ్వా, తాతా మన గుర్తు ఫ్యాను గుర్తు, మీరంతా మన ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండమైన మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి నేను మీ ఇంటి ఆడపడుచు కురుబ ఉషాశ్రీచరణ్ మరియు హిందూపురం పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఆభ్యర్థించారు. ఈ కార్యక్రమలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రిపై దాడిని ఖండించిన వైసిపి నాయకులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రాళ్లదాడిని రాంపురం వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని మేం భావిస్తున్నా మన్నారు. చాలా హేయామైన చర్య అని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు దాడి చేయించారని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఓటు అని ఆయుధంతో రాష్ట్రంలో ఉన్న ప్రజలు ప్రతిపక్షాలకు గుణపాఠం చెబుతాయని ఈ చర్యను ఎన్నికల సంఘం సీరియస్ గా పరిగణించి జగనన్నకు భద్రత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంపురం వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్ రెడ్డి, నారాయణ, మరువపల్లి వెంకటేష్లు, రాంపురం ఆంజనేయులు, రాము, సచివాలయం కన్వీనర్ చిన్న అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో అందజేసిన ఏఐవైఎఫ్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఇంటర్ పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం రాయదుర్గం సమైక్యాంధ్ర భవన్ నందు పథకం మరియు మెమొంటో అందించారు. ప్రతిభ కనబరిచిన కనేకల్ మండల టాపర్ గా మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు 412 మార్కులు సాధించిన అబ్దుల్ రఫ్ కుమార్తె అయేషా కు సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున చేతుల మీదుగా పథకం మరియు మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీల్లో లక్షల లక్షల పేజీలు చెల్లించిన ఫలితాలు రాలేదని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కష్టపడి చెప్పడం ద్వారానే విద్యార్థులు ఈ ఫలితాలు సాధించారన్నారు. చదువుకున్నాలనే పట్టుదలకు విద్యార్థులు ఎక్కడ చదివిన మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు. మేలైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఇలా సన్మానించడం ద్వారా వారిలోని విద్యా నైపుణ్యాన్ని మరింత వెలుగు తీయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోట్రేష్, గురు స్వామి, తిప్పేస్వామి, అబ్దుల్‌రవూఫ్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సాకే హరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైయస్సార్ టిఎఫ్ నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అపాస్ నాయకులు

# అట్టహాసంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

### నివాళులర్పించిన పలు ప్రజా.. కుల.. ఉద్యోగ సంఘాల నాయకులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 130వ జయంతి వేడుకలు అనంతనగరంలో ఘనంగా జరిగాయి. పలు ఉద్యోగ ప్రజా కుల సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ కూడలి ప్రాంగణం ఎంతో కోలాహలంగా కనిపించింది.

**ఎస్సీ ఎస్టీ జేఏసి సాకే హరి ఆధ్వర్యంలో..**

ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ కూడలి వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జై భీమ్ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సాకే హరి తో పాటు దోన తిమ్మప్ప, రామకృష్ణ, ఈశ్వరయ్య, ప్రతాప్, నాగన్న, సుబ్బయ్య, గోవిందు, శ్రీనివాసులు, మురళి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్‌టిఎఫ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు..**

వై ఎస్ ఆర్ టి ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబుళపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని ఓబుళపతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైయస్సార్ టిఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు సురేష్ కుమార్ ఆదినారాయణ స్వామి వెంకటరమణ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్,సత్య సాయి జిల్లా కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు దాసరి వరదరాజులు, వెంకటేశులు, సత్యనారాయణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**యుటిఎఫ్ ఆధ్వర్యంలో...**

యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రపంచ మేధావి విద్యావేత్త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి వి కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు వి.గోవిందరాజులు, గౌరవ అధ్యక్షులు యస్ వి వి రమణయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.సుబ్బారాయుడు, సీనియర్ నాయకుడు కె.నాగేంద్ర,మండల నాయకులు గంగాధర, వెంకట నాయుడు,భాష, యుటిఎఫ్ కార్యకర్తలు పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు.

**ఎస్‌టియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..**

అంటరానితనం వివక్షలపై తలుపెరగని పోరాటం చేసిన స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్ టి యు నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ సురేష్, మాజి ఎస్టియు జిల్లా అధ్యక్షులు రామన్న తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఫోర్టో ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..**

అంబేద్కర్ జయంతి వేడుకలను ఫోర్టో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, ముఖ్య సలహాదారులు శివానందరెడ్డి, టి టి డబ్ల్యూ ఏ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, ఎస్ డబ్ల్యూ టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభమని, ఫోర్టో జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై. ఆదిశేషయ్య,వేణుగోపాల్, ఏపీ ఎస్‌ఏపిఇఏ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవ్, శ్రీనివాసులు, జి యు ఎస్ జిల్లా అధ్యక్షులు శివయ్య, బి సి టి యు జిల్లా అధ్యక్షులు శివమూర్తి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్టియు నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కరణం హరికృష్ణ ఫోర్టో నాయకులు

# డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**డి. హిరేహాల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మలపనగుడి గ్రామము నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నూరస్వామి, మండల సబ్ ఇన్స్పెక్టర్ గురుప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయసాధనకు పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులవుదామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి పాటుపడుతోందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్దే నిదర్శనమని, బడుగుల ఆశాజ్యోతి డాబిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మండల వైసిపి కన్వీనర్ ఎం.వన్నూరు స్వామి మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారత వనికి రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని, అంబేద్కర్ ఆశయాల సాధనకు తూచా తప్పకుండా పాటించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అని అన్నారు. సామాజిక అంతరం తొలగించడానికి రిజర్వేషన్లు విధానాన్ని తీసుకొచ్చి అందరికి సమనత్వపు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, వెనుకబడిన వర్గాలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగంగా అభివృద్ధి సాధించినప్పుడే సమానత్వం సాధించినవారమవుతామని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అదే విధంగా కుల నిర్మూలన కోసం అనేక ఉద్యమాలను చేసి వారి హక్కులను వారికే చెందే విధంగా కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగకర్త అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుద్రేష్, మర్రిస్వామి, రవి గౌడ, గౌసిద్ధ, వంద్రప్ప, మారెన్న, తిప్పేస్వామి, రవిచంద్ర, వన్నూరప్ప, హనుమంతప్ప తదితరలు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం

### ఉరవకొండలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అట్టడుగు వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన గొప్ప యోధుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, మహనీయుని ఆశయాలు దేశానికి ఆచరణీయమని వక్తలు సూచించారు. భావి భారతావని స్ఫూర్తిని, మనుగడను సాగించడానికి రాజ్యాంగం అనే గొప్ప కానుకను మన దేశానికి అందించిన, మహా మేధావి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు కొనియాడారు. ఆదివారం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు ఘనంగా నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనుగ రాజు, జిల్లా కార్యదర్శి కౌకుంట్ల రవి, చెన్నప్ప, రాయంపల్లి వెంకటేశులు, వెలుగొండ ఓబయ్య భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గడియార స్తంభం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మీనుగ భాస్కర్, సాకే భాస్కర్, మండల విద్యాశాఖ అధికారులు ఈశ్వరప్ప, చాపిరి ఎర్రి స్వామి, మల్లికార్జున, కార్యనిర్వహణ కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. దళిత బాంధవుడు అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ్, సోము, హిరణ్య మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ గాంధీ హరిజన హాస్టల్ కమిటీ అధ్యక్షురాలు విశ్రాంత సిడిపిఓ రామంజి నమ్మ, దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, సామాజిక కార్యకర్త పాల్తూరు ఆనందరాజు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు, వారి సహాయకులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. మండలంలోని ఆమిద్యాల సచివాలయంలో స్థానిక సర్పంచ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ప్రతినిధులు, ఉద్యోగాల ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



భారతరత్న బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు

## నల్లమాడ విద్యుత్ శాఖ అధికారులపై కేసులు నమోదు

**నల్లమాడ, మేజర్ న్యూస్:** సినీ నటుడు హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కదిరిలో ప్రచారం ముగించుకుని పుట్టపర్తి నియోజ కవర్గం లోని కొత్త చెరు వులో జరిగే బహిరంగ సమావేశానికి వెళ్లడానికి నల్ల మాడమీదుగా శనివారం సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో నల్లమాడ రావడం జరిగింది. అయితే అదే సమ యంలో విద్యుత్తును తొలగించడంతో అంధకారం ఏర్పడింది దీంతో ఒక్కసారిగా జనం బాలకృష్ణ వాహనం వద్దకురావడంతో ఏం జరుగుతుం దన్న ఆందోళన నెల కొంది. ఈ సమయం లోనే పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఎటు వంటి సమస్యలు లేకుండా నంద మూరిబాలకృష్ణ పంపించడం జరి గిందని సీఐ రాజేం ద్రనాథ్ యాదవ్ తెలిపారు. అయితే విద్యుత్ శాఖ అధి కారుల నిర్లక్ష్యం కారణంగానే శాంతి భద్రతల సమస్య ఏర్పడి ఉంటే ఎందుకు ఎవరు బాధ్యులని అందుకోసం ఆ శాఖ అధికారులపై కేసులు నమోదు చేసినట్లు అంతేకాకుండా సంబంధిత శాఖ అధికారులను విద్యుత్ అంతరాయం విషయం అడిగి తెలుసుకు నేందుకు ప్రయ త్నిం చగా ఆ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని అందుకో సమే వారి పైన కేసులో నమోదు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు లో ఏ పార్టీ నాయ కులైన ప్రచారాలకు గాని సమావేశాలుగాని నిర్వహించే సమయం లో విద్యుత్ అంత రాయం కలిగించ రాద ని తెలిపారు. ఒకవేళ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్య ఉన్నట్లయితే ముందు నే సమా చారం అందించాలని తెలిపారు. దీంతో నల్ల మాడలో బాలకృష్ణ రాక సందర్భంగా అంతరాయం ఏర్పడదంతో ఉద్దేశపూర్వ కంగానే తొలగించినట్లు ఆరోపణలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన టిడిపి నాయకులు



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** బుక్కపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ 133వ జయంతినీ పురస్కరించుకొని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సాకే యశోద రాయుడు కెంపరాజు రాజశేఖర్ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కెంపరాజు రాజశేఖర్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఆరాధించాల్సిన గొప్ప వ్యక్తి అని మనమందరం స్వేచ్ఛ స్వతంత్రాలతో ఉన్నామంటే అందుకు కారణం రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా,జంగం వెంకట్రాముడు,తెలుగు యువత నాయకులు బుల్లె సుధీర్,శామీర్ భాష,రామకృష్ణ,ఎస్సీ నాయకులు మల్లికార్జున,కేశవ,సూరి,ఫణి,జనసేన నాయకులు జయ రాములు, శ్రీనివాసులు, క్యాంటీన్ రవి తదితరులు తెలుగుదేశం పార్టీ మరియు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగుల నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు ఆదివారం పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం తిప్పయ్య, గౌరవ అధ్యక్షులు ఎస్ రవీంద్ర, ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హెచ్ భీమలింగప్ప, నాగరాజు, ఎస్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎండని సైతం లెక్క చేయకుండా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి



**రాయదుర్గం మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం మెచ్చిరి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గడప దగ్గరకు సంక్షేమ పాలన అందాలి అంటే మరోసారి ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవాలని తెలిపారు. “ఫ్యాన్” గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలను అందించి అభ్యర్థించారు. ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని. అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను రాబోయే ఎన్నికలలో మళ్ళీ గెలిపించాలని స్థానిక ప్రజలను మెట్టు విశ్వనాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు వైసిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్న

## జగనన్నను గెలిపించుకుందాం

### ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ మక్బూల్ సతీమణి దిల్షాద్ పర్వీన్



**కదిరి, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో మహిళ సంక్షేమం కోసం అనేక పథకా లను అమలు చేశారని, మహిళా పక్షపాతి సీఎం జగనన్నకు ఓటు వేసి మరోసారి ముఖ్య మంత్రిని చేసుకుం దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కు మద్దతు గా ఆయన సతీమణి బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ ఓటర్లను కోరారు. ఆదివారం పట్టణం లోని 14వ వార్డులో స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిర్వ హించిన ఎన్నికల ప్రచా రంలో ఆమె పాల్గొ న్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడు తూ మహిళా సాధి కారత కోసం పనిచే స్తున్న వైఎస్సార్ కాంగ్రె స్ ప్రభుత్వంలో మహి ళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను నెరవేరుస్తూ 50 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవే ర్చాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆయన రెండవ సారి అధికారం చేప ట్టేందుకు కృషి చేయా లన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలను నెరవేర్చిన జగనన్నకు అధికారం ఇవ్వకపోతే రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అందే సంక్షేమం ఆగి పోవడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కదిరి ఎమ్మె ల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి.ఎస్ మ క్బూల్ తో పాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మలకు ఓటు వేసి అఖండ మెజా రిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గంగాదేవి, 14వ వార్డ్ కో ఆప్షన్ హబీబ్ జాన్, 13వ వార్డ్ కౌన్సిలర్ సహదున్నిసా, 15వ వార్డు కౌన్సిలర్ షేక్ సల్మా, మాజీ మున్సి పల్ చైర్ పర్సన్ వేము ల ఫర్హాన, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు వేముల ఫయాజ్, ఇలాహి, మిలిటరీ ఆంజనే యులు, మాబూబ్ ఖాన్, నౌషాద్ ఖాన్, అమీర్, బాబ్జాన్, ఇమ్రాన్, ఆరిఫ్, మౌలా, సమీవుల్లా, బ్రహ్మ, అశ్వక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఏపీ ఎన్జీవో అనంతపురం జిల్లా

## ఆత్మీయ సన్మాన సభ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవో అనంతపురం జిల్లా ఆత్మీయ సన్మాన సభకు విచ్చేసిన రాష్ట్ర ఏపీ జేఏసీ నూతన అధ్యక్షులు కామ్రేడ్ శివా రెడ్డికి అనంతపురం జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ గౌరవాధ్యక్షులు శ్రీదర్ బాబు, అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి వారి సమస్యలను వినతి పత్రం ద్వారా తెలియజేసారు. నెల వచ్చి పదిహేను రోజులు కావస్తున్నా నేటికీ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకి జీతాలు అందలేదని ప్రతి నెల ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇలానే జరుగుతుందని ఇచ్చే అరకొర జీతాలు కూడా నెల మొదటి రోజుల్లో తీసుకునే పరిస్థితులు ఎన్.హెచ్.ఎం ఉద్యోగులకు కల్పించేలా చూడాలని, పనిచేయించుకోవడంలో ఎంతో కఠినంగా వ్యవహరించే అధికారులు చేసిన పనికి వేతనాలు సకాలములో చెల్లించటంలో నిర్లక్ష్యం వహించటం దేనికి నిదర్శనం అని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఆందోళన చెందు తున్నారని, ఉగాది, రంజాన్ వంటి పర్వదినాల్లో కూడా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు పస్తులతో గడపవలసిన పరిస్థితులు ఉన్నాయని, వేతనాల కోసం నెల అంతా కష్టపడి పనిచేసి వేతనం కోసం ఎదురుచూపులే అని, ప్రతినెల1,2 తేదీల్లో ఇవ్వాల్సిన జీతం 15 రోజులు గడిస్తే గాని రాని దయనీయమైన పరిస్థితులు ఉన్నాయని తెలియజేసారు. అలాగే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలయ్యేలా చూడాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చలలో హామీ ఇచ్చిన విదంగా ప్రతి సంవత్సరం 5% ఇన్సెంటివ్ అమలు అయ్యేలా చూడాలని,లి ఆ సంఘం నేతలు కోరారు. ఈ కార్యక్రమములో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు జయవర్ధన్ రెడ్డి, మహేష్, శివ, ప్రశాంత్ రావు, ఖాదర్, ఎరుకలప్ప, సుదర్శన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, తిప్పే స్వామి, నారాయణ స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం జగన్‌పై దాడికి నిరసనగా మండల వైసీపీ ఆధ్వర్యంలో నిరసన

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, కన్వీనర్ మచ్చన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు వైస్ ఎంపీపీ రేకమ్మ భర్త వెంకటరెడ్డి సర్పంచ్ పురుషోత్తం నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో విజయవాడలో “మేమంతా సిద్ధం” బస్సు యాత్ర అనే కార్యక్రమంలో భాగంగా నిన్నటి రోజున సీఎం జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడికి వ్యతిరేకంగా గుండ్లపల్లి అంబేద్కర్ విగ్రహ కూడలిలో ఆదివారం వైఎస్ఆర్సిపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించినిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల్లో జగన్ కు బస్సు యాత్రలో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక, ప్రజాక్షేత్రంలో జగన్ ను ఎదుర్కొనే ధైర్యంలేక, టిడిపి మరియు మిత్రపక్షాలు కూటమిగా ఏర్పడి జెండాలు జతకట్టి జగన్ ని ఓడించే దమ్ములేక చీకటిలో దాడి చేయడం పిరికిపందుల చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యంలో స్వాగతించారని, రాబోవు ప్రజాక్షేత్రంలో టిడిపికి దాని మిత్రపక్షాలకు(ఎన్నికలలో) గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మారుతిరెడ్డి, ముత్యాల రెడ్డి, బోయ పాతన్న, కర్ణాకర్, పురుషోత్తంరాజు, ధనంజయ, అనిల్, శ్రీనివాస్ నాయక్, గురుమూర్తి, మాల తిప్పేస్వామి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** భారతదేశ రాజ్యంగా నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని తెలుగు దేశం జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, సర్పంచ్ రామ్మోహన్ కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో గుండ్లపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### ఓటు హక్కుపై అవగాహన సదస్సు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కసాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఓటు హక్కు పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసి ఓటర్ల కు అవగాహన కల్పించడం జరిగింది. వక్తలు ఈ సందర్భంగా బాబా సాహెబ్ అందించిన ఓటు హక్కు ను దుర్వినియోగం చేయకుండా మంచి అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని మద్యం, కానుకులకు లొంగకుండా ఓటర్లు అందరూ ఓటు హక్కును వినియోగించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివరామ్, సురేంద్ర, స్వామిదాసు, పవన్ ఆంజనేయులు, సూర్యనారాయణ, జయరామ్, సమితి సభ్యులు రాయల్ అనిల్, రామాంజినేయులు, లాల్ రెడ్డి (పారా లీగల్ వాలెంటీర్ ) బాల్ రాజ్, ఈరప్ప, రామచంద్ర, తిక్కస్వామి, రమేష్, రవి, నారాయణ స్వామీ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీ ఆధ్వర్యంలో పలువురు బిజెపిలో చేరిక

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో వైకాపాకు గట్టి గుర్తింపు, బల మైన కార్యకర్తలు, అభి మానులు ఉన్న గ్రామం గా గుర్తింపు పొందిన బీడీ మర్రి గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ఎంపీపీ ఆదినారాయణ యా దవ్ ఆధ్వర్యంలో ధర్మవరం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. వైకాపా పార్టీ ఆవి ర్భావం నుండి బీడీ మర్రి వైసిపికి కంచు కోటగా గుర్తింపు పొందింది. బీసీ సామా జిక వర్గానికి చెందిన ఒక బలమైన వర్గము నివసిస్తున్న ఆ గ్రామం లో వైకాపాకు తిరుగు లేని స్థానం గా గుర్తింపు ఉంది. ఆ గ్రామానికి చెందిన పాఠశాల కమి టీ చైర్మన్ రామంజి, వార్డ్ మెంబర్ రమేష్, చంద్రమోహన్, నాగప్ప తదితరులు బిజెపిలో చేరడం ఆ గ్రామంలో చర్చనీయాంకంగా మారింది.

## దొంగిలించిన ట్రాక్టర్ ఆచూకీ తెలపండి : రైతు ఆవేదన



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించిన టాక్టర్ ఆచూకీ తెలపాలని రైతు రవి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని పె డపల్లి గ్రామంలో గత నెల 31వ తేదీన రాత్రి 11:30 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్లు దొంగలించారని అదే గ్రామంలోని సరోజమ్మ హెూటల్ వద్ద గల సిసి ఫుటేజ్ లో తేటతెల్లమైందని, ఇదే విషయాన్ని రెండో తేదీ న పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని,ఈ విషయం గురించి పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించలేదని నాటి నుండి నేటి వరకు ఎలాంటి ఆచూకీ లభించలేదని, మేము అనుమానం ఉన్న చోట్ల వెతికామని అయినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. 2010మోడల్ ఫర్గోషన్ ట్రాక్టర్ మూడు లక్షలకు కొనుగోలు చేసి కొత్త ట్రాలీ బిగించి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్న తరుణంలో టాక్టర్ను దొంగలించడంతో వ్యవసాయం చేయలేక పోతున్నామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కావున పోలీసులు వెంటనే స్పందించి , గోరంట్ల వైపుకు తీసుకువెళ్లిన ట్రాక్టర్లు గుమ్మయ గారి పల్లి గోరంట్ల, తదితర ప్రాంతాలలో సీసీ కెమెరాల పుటేజులు పరిశీలించి దొంగల ఆచూకీ తెలుసుకోవాలని ఆయన కోరారు.

## అమరవీరులను స్మరించుకోవడం కోసమే అగ్నిమాపక వారోత్సవాలు...

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాడిన అమరవీరుల స్మరించుకోవడం కోసమే ఈ అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్ని మాపక సేవల శాఖ పుట్టపర్తి అగ్ని మాపక కేంద్రము సిబ్బంది తెలిపారు. అగ్ని మాపక వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుపుకుంటారు అందులో భాగంగా మొదటి రోజు కేంద్రము నందు ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించి వారోత్సవాలు ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమం వారం పాటు నిర్వహిస్తామని, ఒక్కొక్క రోజు ఒక్కొక ప్రదేశం నందు అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించి అక్కడి ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలను నివారించుట మా శాఖ వంతుగా కృషి చేస్తామని మా శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల ప్రాణాలు ,ఆస్తి కాపాడటమే ముఖ్య ధ్యేయంగా పని చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమము లో ముఖ్య అతిథిగా టి. హేమంత్ రెడ్డి , జిల్లా అగ్ని మాపక అధికారి, యన్. నాగరాజు నాయక్, సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి, ఎస్ఎండి సయ్యద్, కేంద్రధికారి , పుట్టపర్తి అగ్ని మాపక సిబ్బంది ఈ కార్యక్రమము లో పాల్గొన్నారు.



## ఎండ తీవ్రతకు గురి కాకుండా జాగ్రతలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం,మేజర్ న్యూస్ : ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ మరియు మే నెలల్లో అధిక ఉష్ణోగ్రత ఉన్నందున వడదెబ్బకు గురుకాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వడదెబ్బ సమస్యలు తెలియజేసేందుకు అనంతపురం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ : 08554 – 220009 కు తెలియజేయాలని సూచించారు. ప్రజలు ఎండ తీవ్రతకు గురి కాకుండా తలపై టోపీ పెట్టుకోవాలి లేదా రుమాల్ పెట్టుకోవాల న్నారు. తెలుపు రంగు గల కాటన్ వస్త్రాలు ధరించాలని, వీలైనంత వరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించడం చేయాలన్నారు. దాహం వేయకపోయినా తరుచుగా నీటిని తాగాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగాలన్నారు. వడదెబ్బ లక్షణాలు గుర్తించాలి. తలనొప్పి, తల తిరగడము, తీవ్రమైన జ్వరం కలిగి ఉండటం, మత్తు నిద్ర ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి, వడదెబ్బకు గురైన వారు సాదారణ స్థితికి రానిచో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. వడగాల్పులు వీచే అవకాశం ఉన్నదని వాతావరణ అధికారులు తెలియచేశారని, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు మరవలేమన్నారు.భారత జాతి ఐక్యత కాపాడటానికి కుల నిర్మూలనకు అంబేద్కర్ సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు.

ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని అంబేద్కర్ ని రాజకీయంగా వాడుకుంటున్నారు తప్ప ఏ ఒక్క దళితులకు న్యాయం చేయడం లేదన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దళితులపై దాడులు చేసి వారిని చంపడం ఇలా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అరాచకపాలన సాగిస్తున్నారని విమర్శించారు.మోడీ 400 పైగా ఎంపీ సీట్లు ఇస్తే మేము రాజ్యాంగాన్ని మారుస్తామని బాహాటంగా చెప్తున్నారు. అంబేద్కర్ కేవలం దళితుల కోసమే కాకుండా అన్ని వర్గాల కోసం పాటుపడ్డారని సూచించారు.అంతేకాదు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. బిజెపికి కొంగు కాస్తున్న వైఎస్ఆర్సీపి,టిడిపి పార్టీలు రాష్ట్ర అభివృద్ధి కి దోహదం చేస్తున్నాయన్నారు.కావున అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కదిరప్ప, పుట్టపర్తి నల్లమాడ కన్వీనర్లు గౌస్ బాషా గంగాద్రి, ఓబీసీ సెల్ బాలకృష్ణ యాదవ్, రిటైర్డ్ హెడ్మాస్టర్ జగదీష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సానే శ్రీధర్ రెడ్డి, ఎర్రగుండ్ల వాసుదేవ రెడ్డి, పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదాం

- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ - జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ నేతృత్వంలో ఆదివారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ నివాళులు అర్పించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సంఘ సంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచారని ఎస్పీ గుర్తు చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా విశేష శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించడం ముదావహమన్నా రు . సమాజంలో కుల, మత, లింగ విచక్షణ నిర్మూలనకు మరియు మహిళల సాధికారత కొరకు ఎంతో కృషి చేసిన మహనీయుడని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్ లక్ష్మీనారాయణరెడ్డి, ఆర్ రెడ్డెప్పరెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ



సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి , ఇతర సిబ్బంది పాల్గొని డా. బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

– విహెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి వీహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి తదితరులు ఆదివారం పూలమలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పెద్దన్న మాట్లాడుతూ అంబేద్కర్ ఆయన విద్యాభ్యాసం లోనే ఎన్నో ఇబ్బందులు పడి ఎన్నో అవమానాలు పడి కులవక్షతకు గురై అయిన ఎక్కడ కూడా రాజీ పడకుండ విద్యాభ్యాసం చేసి ప్రపంచంలోని అత్యుత్తమ నేతగా గుర్తింపబడిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలని, మహిళలకు రిజర్వేషన్లు ఉండాలని, నియోజకవర్గాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలని కుల వివక్షత రూపుమాపాలని తదితర వాటిపై నిరంతరము పోరాటం చేశారని కొనియాడారు. విహెచ్పీఎస్ మహిళ నాయకురాలు పద్మ



, నగర అధ్యక్షులు నాగరాజు, నాయకులు రెడ్డప్ప సిద్ధప్ప వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో

# ఘనంగా డా బిఆర్.అంబేద్కర్ జయంతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన కార్యాలయం నందు డా బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ గారు చిన్న వయసు నుండే ఎన్నో ఇబ్బందులు. ఎదుర్కొని. ఉన్నత చదువులు చదువుకొని. ఈ ప్రపంచంలో నే గొప్ప మేధావిగా గుర్తింపు పొందడమే కాకుండా ఎంతో కష్టించి మన దేశానికీ రాజ్యాంగము రచించి. రాజ్యాంగ నిర్మాతగా గుర్తింపు పొందాడని అలాగే అనేక రకాలుగా దేశానికీ సేవ చేసాడని , ముక్యంగా సామజిక న్యాయం కోసం తన జీవితాంతము కృషి చేసాడని. కొనియాడారు. ఈ కార్యక్రమంలో. ప్రోగ్రాం అధికారి డా సుజాత , జిల్లా కుష్ఠ మరియు టీబీ. ఎయిడ్స్ అధికారి డా అనుపమ జేమ్స్ ,కార్యాలయ పరిపాలన అధికారి



గిరిజ మనోహర్ రావు , కార్యాలయ సూపరిండేంట్స్ విజయభాస్కర్ రెడ్డి , శ్రీనివాసులు , డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్ ,లక్ష్మన్న, హేమలత రాజు, పవన్ ,సీన , ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంపై దాడిని ఖండిస్తూ గాంధీజీ విగ్రహం వద్ద నిరసన

### – నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన మాలగుండ్ల శంకర్ నారాయణ, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో సీఎం వైఎస్ జగన్ పై జరిగిన దాడిని మాలగుండ్ల శంకకర నారాయణ తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమం లో పెనుకొండ ఏమ్మెల్యే, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకకర నారాయణ మరియు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, నగరం మేయర్ మొహమ్మద్ వసీం సలీం, జిల్లా వైసీపీ అధ్యక్షులు పైలా నరసింహయ్య,జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ,ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ లిఖిత, డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి,వాసంతి సాహిత్య,మాజీ ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రీజినల్ కోఆర్డినేటర్ బిసి రమేష్ గౌడ్ పాల్గొని దాడిని తీవ్రంగా ఖండించారు.ఈసందర్బంగా శంకర్ నారాయణ గారు



మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ గారిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. జగన్‌పై జరిగిన దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నేతలు నాయకులు, కార్యకర్తలు, జగన్ సోల్జర్స్ ,అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగనన్నపై దాడి పిరికి పంద చర్య

అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం బస్సు యాత్రలో భాగంగా శనివారం విజయవాడలో జగ నన్న పై తెలుగుదేశం గుండాలు దాడి చేయడం పిరికిపందల చర్య అని మండల డీ లర్ల సంఘం అధ్య క్షులు కొండ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి కుట్రలు ఎన్ని ప్రయత్నించిన ప్రజల గుండెల్లో నుంచి జగనన్న వేరు చేయలేరని ఆయన తెలిపారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మళ్లీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆయన తెలిపారు. ఇలాంటి దాడులను పార్టీలు కాతీతంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ స్థావరంపై దాడులు

### – 500 లీటర్ల సారా ఊట ధ్వంసం... 28 లీటర్ల నాటు సారా స్వాధీనం – ఒకరి అరెస్టు... కేసు నమోదు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కంబదూరు పోలీసులు ఆ పోలీసు స్టేషన్ పరిధిలోని గుద్దెల గ్రామ పొలాల్లో ఉన్న నాటు సారా తయారీ స్థావరంపై దాడులు నిర్వహించారు. 500 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసి 28 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకు న్నారు. ఒకర్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.



## ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో చేరికలు

### – మల్లయ్యగారిపల్లి, తండాలలో కందికుంట ప్రచారం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గం లో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తెలుగుదేశం పార్టీలోకి వైఎస్ఆర్సిపి నుండి వలసలు పరంపర కొనసాగుతూనే ఉన్నాయి. టిడిపి బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో నిత్యం పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం కదిరి రూరల్ మండలంలోని మల్లయ్య గారి పల్లి, తండా లకు చెందిన పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలకు చేరారు. దీనితో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. అనంతరం ఆయా గ్రామాల పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే బట్టి కందికుంట కోరారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన జగన్మోహన్ ఎస్టీలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శిం చారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ హామీలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సూచిం చారు. ఎమ్మెల్యే పార్టీ కందికుంట వెంట గ్రామాల ప్రజలు విశేషంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## కెఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని కె ఎస్ ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య, అధ్యాపకులు రామాంజనేయులు నేతృత్వంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఆయన ప్రపంచానికే ఆదర్శప్రాయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



తలుపుల, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మాజీ వార్డ్ మెంబర్ పందిటి కుల్లాయప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటంతో పాటు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి వారి శ్రేయస్సుకు కృషిచేసిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ కొనియాడారు. బిఆర్ అంబేద్కర్ ఆశయాలతో మనమంతా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రకాష్ నగర్ కాలనీవాసులు తో పాటు గంగరాజు పాల్గొన్నారు.

## విడపనకల్లు చెక్ పోస్టు వద్ద 4.34 లీటర్ల కర్నాటక మద్యం సీజ్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు విడపనకల్లు చెక్ పోస్టు వద్ద ఎస్సై ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు 4.34 లీటర్ల కర్నాటక మద్యం సీజ్ చేశారు. కర్నాటక నుండీ బస్సులో అక్రమం గా తరలిస్తుండటాన్ని తనిఖీల ద్వారా గుర్తించి వివిధ బ్రాండ్లకు చెందిన కర్నాటక లిక్కర్ బాటిళ్లను పట్టుకున్నారు. కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.



## గుత్తి మండలం బేతాపల్లిలో ఎన్నికల ప్రక్రియ ఎంసిసిలపై అవగాహన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు గుత్తి మండలం బేతాపల్లిలో ఎన్నికల ప్రక్రియ, ఎం సి సి లపై సి.ఐ వెంకట్రామిరెడ్డి, ఎస్సై నభీరసూల్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన చేశారు. ప్రశాంత వాతావరణం కల్పిస్తాం స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు అనుసరించాలని కోరారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా ఈ ఎన్నికలలో అందరూ పోలీసులతో సహకరించాలన్నారు.



### ఇండియా కూటమి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి

# కెఎస్ షానవాజ్‌ను గెలిపించుకుందాం..

కదిరి, మేజర్ న్యూస్ : దేశం ప్రమాద కోరల చిక్కుకుందని, ప్రధాని మోడీ కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైం దని వచ్చే ఎన్నికల్లో దేశంలో ఇండియా కూటమిని, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కె ఎస్ షాన్వాజ్ ను ప్రజలు గెలిపించాలని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం కదిరి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కె ఎస్ షానవాజ్ తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బడా సుబ్బారెడ్డి ఇతర నాయకులు మాట్లా డారు. దేశంలో బరితెగించిన విద్యాసానికి కారణం గత పది సంవత్స రాలుగా దేశాన్ని అన్ని విధాలుగా విదేశాల వైపు నడిపిస్తున్న ప్రజ లు మౌనం వహించ డమే కారణమన్నారు. బిజెపి నీతివంతమైన మాటలే తప్ప.. ఆచర ణలో అవినీతికరమైన పార్టీ దేశంలోనే లేదన్నారు. ఎందుకు సాక్ష్యం ఎలక్ట్రోల్ బాండ్లు అని పేర్కొన్నారు. వైసిపి టిడిపిలు బిజెపికి కొమ్ముకాస్తున్నాయని ఈ రెండు పార్టీలకు ఓటు వేయద్దు



అని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఎస్ శానవాజ్ గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనిం చాలని కోరారు. సమావేశంలో ఇండియా కూటమి నాయకులు ఇమ్రాన్, లియాకత్, జిఎల్ నరసింహులు రాజేంద్రప్రసాద్, బాబ్జాన్, మధు నాయక్, రమణ ,ముస్తాక్, అష్రఫ్ ముబారక్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై దాడి పిరికిపంద చర్య : జట్పీటిసి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్త ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ వాడలో మేమంతా సిద్దం బస్సు యాత్ర నిర్వహిస్తున్న క్రమంలో ఆయన పై జరిగిన రాయి దాడి పిరికి పంద చర్య అని జట్పీటిసి బసిరెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల వైఎస్ఆర్ సీపీ కార్యలయంలో పాత్రికేయుల సమా వేశం నిర్వహిం చారు. మొదటగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అర్హులైనా ప్రతి ఒక్కరికి నేరుగా లబ్ధి చేకూర్చారనీ. తన పాలన విధానంలో పేదల గుండెల్లో చెర గని ముద్ర వేసుకు న్నారనీ, ఏ ప్రాంతంలో చూసినా బస్సు యాత్ర కు వస్తున్న అశేష ప్రజా నీకం, స్పందన ను చూసీ ప్రతి పక్షాలు ఓర్వలేక ఓటమి భయంతో దుండు గులు చేత రాళ్ళ డాడీ చెపించడం పిరికి చర్యఅని చంద్ర బాబు ముఖ్య మంత్రి గా ఉన్న సమయంలో ప్రజలు సొమ్మును దోచుకొని తన కుటుంబం కోసం పరి తపించారన్నారు.ప్రజలకి ఏమి లబ్ది చేకూర్చరో చెప్పా లని, దొంగ చాటుగా మామ ను చంపి దొడ్డి దారిలో ముఖ్యమంత్రి అయిన చంద్ర బాబుకు కాలం చెల్లిందన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి తన పాలనలో చేసిన దానికంటే తన తనయుడు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తూ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రజా నేత పై దాడిని ప్రజలు గమనిస్తున్నా రనీ, రాబోవు ఎన్నికల్లో టీడిపి నీ మట్టి కరిపిస్తా రనీ, ఓటు రూపంలో తగిన బుద్ది చెప్పటా నికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ తెలిపారు. సమావేశంలో కన్వీనర్ బట్టి హైదర్ వలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దశరథ నాయుడు, సీనియర్ నాయకులు లక్ష్మిపతి యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాస రిశ్రీనాథ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, యనమల సోమిరెడ్డి, ఆనంద్ రెడ్డి, జేసియస్ కన్వీనర్ సమీవుల్లా, సర్పంచులు పంచ రత్నమ్మ, హైటెక్ రమణ, అలి, సీనియర్ నాయకులు కల్లీ పల్లి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు లోటారీ మౌలాలి, నజీర్, రమణా రెడ్డి, హను మంతు రెడ్డి, రమణ, దొడ్డెప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్..

### - బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్పీ ఘన నివాళులు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి మహనీయుని చిత్రపటానికి జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, మహా జ్ఞాని, న్యాయవాది, సంఘ సంస్కర్త అని, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని, పేదలు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అన్నారు. అంటరానితనం, వివక్ష నిర్మూలించాలని అలుపెరగని పోరాటం చేసిన కృషీవలుడని, అంబేద్కర్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనా పట్టుదలతో విద్యనభ్యాసించి ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని విద్య ద్వారానే మార్పు వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ విష్ణు , ఏ ఆర్ ఏ ఎస్ పి విజయ్ కుమార్, చంద్రశేఖర్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రమణ మహర్షి వారి 74వ ఆరాధన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అరుణాచలం స్థావరంగా ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి కదలకుండా ప్రపంచవ్యాప్తంగా భక్తులను చేసి వారికి నీవెవరో తెలుసుకోవాలని ఆత్మ పరమాత్మ గురించి ఎంతో జ్ఞానం ఎంతమందికి జ్ఞాన బోధ చేసినటువంటి రమణ మహర్షి వారి 74వ ఆరాధన సందర్భంగా ఈ దినం సాయంకాలం ప్రభుత్వాసుపత్రి వద్ద నారాయణ సేవ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విజయ సాయికుమార్ మాట్లాడు తూ గత పది సంవత్సరాలుగా లిప్రతి పౌర్ణమికి అరుణాచలంలో మహేశ్వర పూజ అన్నపూర్ణేశ్వర సేవలి సాధు భోజనం మొదలగు కార్యక్రమాల్ని నిర్వహిస్తూ ఎంతోమంది సాధువులకు మహర్షి లకు భక్తులకు అన్నప్రసాదాన్ని పంచిపెడుతు న్నామని మహర్షి ఆరాధన సందర్భంగా వారి జయంతి మరియు ఆరాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని అమడ గూరు, కసముద్రం, మహమ్మదాబాద్, చిన్నగానిపల్లి, పూల కుంట్లపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం లో మండల దళిత నాయకులు, పాత్రికే యులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళు ల ర్పించారు. ఈ సంద ర్భంగా పాత్రికేయులు ధర్మా రెడ్డి, ఎల్లం రాజులు మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి మార్గద ర్శకుడుగా నిలిచారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో యువత, విద్యార్థులు నడవాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో నరసింహులు నవీన్ ఆదినారాయణ, ఆటో యూనియన్ నాయకులు, పంచా యతీ వర్కర్స్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



తాడిపత్రి మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బీసీవై ఇంచార్జ్ డాక రాజు పేర్కొన్నారు. బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భం గా ఆదివారం పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో బిసి వై నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఈఓ రాజ శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివ్వా లర్పించారు. స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యా లయంలో సర్పంచ్ పంచ రత్నమ్మ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. సర్పంచ్ పంచ రత్నమ్మ మాట్లా డుతూ భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీనవ ర్గాల ప్రజల సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం ఎనలేని కృషి కృషి చేసిన మహా నీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కన్వీనర్ బట్టి హైదర్ వలి, జట్పీటీసి అనితా విశ్వనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దశరథ నాయుడు, ఎంపీటీసీలు సర్పం చులు స్థానిక నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని కామారుపల్లి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి పలువురికి గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు నుంచి అనంతపురం కు వస్తున్న ఆటో కామారుపల్లి వద్ద రహదారిపై కుక్క అడ్డు రావడంతో ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో నల్లప్ప, నారాయణమ్మ, లావణ్య, వంశీ లు ఉన్నారు. వీరితోపాటు మరో ఇద్దరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని గమనించిన కారు లో ప్రయాణిస్తున్న వారు గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేర్చి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమా దంలో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చినందు కు ప్రతి ఒక్కరూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కుట్ర, డ్రామాలకు కేరాఫ్ అడ్రస్ జగన్

- నాడు కోడి కత్తి డ్రామా, గొడ్డలి వేటు
- నేడు గులకరాయి నయ డ్రామా
- జగన్ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- **సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**




కదిరి, మేజర్ న్యూస్ : కుట్ర, కొత్త తరహా డ్రామా రాజకీయాల్లో చేయడంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధహస్తుడని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆరోపిం చారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మా ట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో జగన్ నయా డ్రామాకు తె రలేపారని అందులో భాగమే గులకరాయి వేటు అంటూ ఆరోపిం చారు. 2019 ఎన్నికల సమయంలో ప్రజల్లో సానుభూతి పొంద డానికి , రాజకీ యమే పరమావధిగా సొంత బాబాయ్ ని గొడ్డలివేటు తో హత్య చేయించి.. ఆపై గుండెపోటు డ్రామా మొదలెట్టి.. ఆపై గొడ్డలిపోటుగా మారిందని విమర్శిం చారు. వివేక నంద రెడ్డి హత్య ను టిడిపి పై నెట్టేసి, రాజకీయంగా జగన్మోహన్ రెడ్డి లబ్ధి పొందినట్లు ఆరోపిం చారు. అంతేకాకుండా గత ఎన్నికల సమ యం కంటే ముందు విశాఖపట్నం ఎయి ర్పోర్ట్ నందు కోడి కత్తి తో భుజంపై పొడిపిం చుకొని.. తనను ఏదో చంపడానికి ప్రయత్నిం చారని అప్పట్లో సైతం టిడిపి పై పెద్ద ఎత్తున దుష్ప్రచారాన్ని చేశా రని గుర్తు చేశారు. ఇప్పుడేమో ఎన్నికలు సమీపిస్తుండగా, ఆ పార్టీకి చెందిన శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఈ నెల 10న మరో నాలుగు రోజుల్లో రాజకీయ స్థితి స్థితిగతులు, ఎన్నికల ఫలితాలను మార్చివేసే ఘటన జరుగుతుం దని , సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టినట్లు ఆరోపిం చారు. ఇందు లో భాగంగానే నేడు గులకరాయి వేటు జగన్మోహన్ రెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్ లపై కనుబొమ్మలపై గులకరాయి వేటు పడడం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు. నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేయ కుండా కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమే గొడ్డలి వేటు, కోడి కత్తి డ్రామా, గులక రాయి వేటు ఇలాంటివి తెరపైకి తీసుకువ చ్చారన్నారు. ఎన్నికలు ముగియ గానే డ్రామా అటకెక్కించడం జరుగుతోందని విమర్శించారు. సొంత చెల్లెలు తమకు న్యాయం చేయాలం టూ వివేకానంద రెడ్డి చంపిన హంతకులను జగన్మోహన్ రెడ్డి కాపాడుతున్నారని పదేపదే ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజాస్వా మ్యాన్ని రక్షించాలని, ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని వారు ప్రజలను కోరుతుంటే, జగన్మోహన్ రెడ్డి మాత్రం డ్రామా రాజకీయాలకు తెర లేపారని పేర్కొన్నారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంతో లక్ష్యంతో ప్రజల్లో సానుభూతి సంపాదించడా నికి కుట్ర రాజకీయాలకు తెర లేపారని విమర్శించారు. ఎన్ని రోజులు ఇలా కుట్ర రాజకీయాలు సానుభూతితో ప్రజల్లో లబ్ధి పొందడానికి చూస్తారని, ప్రజలు వీటిని నమ్మే పరిస్థితిలో లేరని, ఈ విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు.

## 'ఇంటింటికి మెట్టు' కార్యక్రమంలో పర్యటించిన మెట్టు విశ్వనాథ్‌రెడ్డి



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం ఆర్ కొత్తపల్లి గ్రామంలో 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా "ఇంటింటికి మెట్టు" కార్యక్రమంలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొని ప్రతి ఇంటిను సందర్శించారు. రాబోయే ఎన్నికలలో భారీ మెజారిటీతో రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్ సీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డిని గెలిపించుకుంటాం అంటూ ప్రతీ గడప లోను ఆడపడుచుల ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగింది. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు ప్రతీ గడపకు అందుతున్న సంక్షేమంతో మళ్ళీ జగనన్నే కావాలి, మన మెట్టు గోవింద రెడ్డి రావాలి అనే నినాదంతో పల్లెల్లో మారుమ్రోగాయి. ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని గెలిచాక తప్పక తీరుస్తానని భరోసా ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంత్ రెడ్డి, కాంట్రాక్టర్ లు క్లాస్ వన్ కొత్తపల్లి సత్తిరెడ్డి నేత్రపల్లి కాంతారెడ్డి , తాళ్లకెర వీరభద్ర రెడ్డి, కె పీ దొడ్డి సర్పం చ్ రమేష్, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ, బే లోడు రామాంజనే యులు, బి టి పి గోవిం దు, రాజు మండల ప్రజా ప్రతి నిధులు, మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తి

- సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తిగా ముందుకు వెళ్లాలని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అందుబాటులో ఉన్న పిల్లలతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయులు శివ, విద్యార్థులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మనిషి యొక్క విలువలను పెంచేది విద్య మాత్రమేనని, విద్య కులాలకు, మతాలకు అడ్డు కాదన్నారు. అంబేద్కర్ యొక్క జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయులు శివ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు బీసీ సంక్షేమ సంఘం నాయకుల నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆవుల చక్రధర్ యాదవ్, బీసీ సంక్షేమ ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## పుట్లూరు మండలంలోని గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు పుట్లూరు సి.ఐ సుబ్రమణ్యం, ఎస్సై హేమాద్రిల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఈరోజు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పుట్లూరు మండల పరిధిలోని ఎల్లుట్ల, మడుగుపల్లి, గరుగు చింతలపల్లి, కోమటికుంట్ల గ్రామాలలో ఈ కవాతు కొనసాగింది. ఎల్లుట్ల గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఎన్నికల వేళ...అల్లర్లు, గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సాయుధ బలగాలతో పాటు సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఒకటో డివిజన్ ఎంజి కాలనీ,ఎర్ర నేల కొట్టాల్ షేక్ నూర్ బాబా సోషల్ వర్కర్ ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సహకారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత గుండె వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవటం జరిగింది. ప్రస్తుతం గడుస్తున్నా వాతావరణం ని దృష్టి లో పెట్టుకొని ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రతలు తీసుకోవాలని వైద్య సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల జాకీర్. గరీబ్ క దర్ద్ ట్రస్ట్ జిలాన్ ముస్లింల ఐక్యవేదిక నిజాం, సోషల్ వర్కర్ నూర్ బాబా, మాజీ కౌన్సిలర్లు పావురాల శేఖర ,చంద్రమౌళి , జనార్దన్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్. సాదిక్ వలి అనంత రెడ్ డ్రాప్ ట్రస్ట్ సర్దార్,రాజు , శౌకత్ ఖాన్, బాషా, షేక్షావలి. మొహమ్మద్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.





## డా బి.ఆర్ అంబేద్కర్‌కు ఏపీ ఎమ్మార్పీఎస్ ఘన నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డా. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయం తిని పురస్కరించుకొని ఏపీ ఎమ్మార్పీ ఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు.రమణ మాది, యు చిన్న పెద్దన్న మాదిగ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కోసం ఎన్నో అవమానాలు భరిస్తూ ఎన్నో ఒడిదుడుకులు పడుతూ రాజ్యాంగం రచించారన్నారు. ఆయన ఆశ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యమయ్య రామకృష్ణ ,లోకేష్,నా గరాజు, మల్లికార్జున, సాయి, కొంటెన్న,సోము, హరి,సునీల్, శేట్టి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంహెచ్‌పిఎస్ ఆధ్వర్యలో అంబేద్కర్ జయంతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారతరాజ్యంగా నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివా రం స్థానిక అంబేద్కర్ విగ్రహా నికి మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూ రి ఓబిలేసు ఆధ్వర్యంలో ఉత్సవా లు నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు అర్పించారు. అనంత రం స్థానికంగా సామాజిక ఉద్యమ కారులకు మజ్జిగ, మంచి నీరు సరపరా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్జి ఈశ్వరయ్య, చింతమాని కుమార్, లాయర్ లబ్బే ముత్యాలప్ప, గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తంగేడు కుంట జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో 2005 -06 పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు ఆదివారం పాఠశాల నందు ఆత్మీయ సమావేశాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొని తమ తీపి గు ర్తులు నెమరు వేసుకు న్నారు.రోజంతా ఎంతో ఉత్సాహంగా గడుపు తూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకున్నారు. నాటి ఉపాధ్యాయులు చెన్నారెడ్డి , జయ చంద్రారెడ్డి ,రాధమ్మ , కృష్ణమూర్తి, జనార్ధన్ , నరేష్, పఠాన్ బాబా ద్దీన్ ఖాన్, రవి కుమార్ ,సునీత రెహనా, మధు సూదన్ , కరుణాకర్ రెడ్డి పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశిం చి సందేశం ఇచ్చారు. విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకో వాలని పిలుపుని చ్చారు. అనంతరం విద్యార్థులచేత గురువులకు ఘనంగా సన్మానం జరిగింది. .ఈ కార్యక్రమంలో జగన్ అశ్విని, మూర్తి, శశికళ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డా.బి.ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. నివాళు లు అర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య అధ్యక్షులు



వర్ల శంకర్, పంచాయతీ రాజ్ శాఖ నుంచి వెంకటేష్, రవికుమార్, హరి కృష్ణ, వర ప్రసాద్,రమణయ్య, రవి, మద్దిలేటి, రోడ్లు భవనాల శాఖ నుంచి కాటమయ్య, బాలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

### – మద్దతు పలికిన సిపిఐ,ఏపీ రైతు సంఘం



తనకల్లు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొంతలపల్లి పంచా యతీ 183 - ఎ ప్రభు త్వ స్థలంలో సంవ త్సరం కిందట నిరుపే దలు కార్మికులు, బహుజనులు, గిరిజ నులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల వారు మాకు ఇళ్ల పట్టాలు ఇవ్వా లంటూ సిపిఐ పార్టీ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహిం చారు. ఈ విషయంపై అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ఎవ్వరూ స్పందించక పోవడంతో అర్హులైన నిరుపేదలతో పాటు కార్మికులు, కర్షకులు ప్రభుత్వ స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్ట డానికి ఆదివారం శ్రీకా రం చుట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతు గా సత్యసాయి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వేమయ్య యాదవ్ తో పాటు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కిష్టప్పలు హాజర య్యారు. నిరుపేదల ఇంటి స్థలాల నిర్మా ణానికి భూమి పూజ చేసి వారి కి కేటా యించిన స్థలాల్లో నిర్మాణాలను మొద లెట్టారు. ఈ సందర్భం గా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ 99 సంవత్సరాలుగా భార త కమ్యూనిస్టు పార్టీ అనేక భూ పోరాటాల ద్వారా నిరుపేదలకు భూమి అందించిన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ అని బొంతలపల్లి గ్రామ పరిధిలోని 183- ఎ ప్రభుత్వ స్థలంలో నివేశస్థలాల కోసం నిరుపేదలు బడుగు బలహీన వర్గాలు వారికి తోచిన పద్ధతుల్లో నిర్మాణానికి కృషి చేయాలని పిలు పు నిచ్చారు. ఈ ప్రభుత్వ స్థలములో అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలతోపాటు ఇల్లు నిర్మించే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుం దన్నారు. అవినీతి రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యా పారులు వందల వేల ఎకరాల్లో భూకబ్జాలకు తెరతీసారని ఉమ్మడి కుటుంబాల్లో పేదల జీవితాలు నలిగి పోతున్న సంగతులు అర్థం అవ్వలేదని ప్రభుత్వాలతో పాటు ప్రభుత్వాధికారులను ప్రశ్నించారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కిష్టప్ప మాట్లాడుతూ కోనేరు రంగారావు సిఫారస్ కమిటీ ప్రతి దళితు నికి,వ్యవసాయ కుటుంబానికి ఒక హెక్టార్ భూమి పంచేలా అసైన్డ్ భూములు రాష్ట్రంలో ఉన్నాయని తెలిపిన ఆ విషయాలను పక్కనపెట్టి రాజకీయ పార్టీలు పేదలను బహుజనులను గిరిజనులను దళితు లను మభ్యపెట్టి ప్రలోభాలకు గురిచేసి ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుం టున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు సిపిఐ మండల కన్వీ నర్ రెడ్డప్ప, సిపిఐ ములకలచెరువు మండల కన్వీనర్ అంజనప్ప, కౌలు రైతుల సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, రైతు సంఘం నాయకులు రమణ, సిపిఐ నాయకులు రవి, ఆనంద్ శ్రీనివా సులతోపాటు పార్టీ కార్యకర్తలు, నాయ కులు, కార్మికులు, కర్షకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నల్లమాడలో ఆదివారం పంచా యతీ కార్యాలయం సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి నల్లమాడ పంచాయతీ సర్పంచ్ రమావత్ భారతి పంచాయతీ కార్య దర్శి జనార్దన్ రెడ్డి కుటాలపల్లి ప్రాథ మిక పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు చాంప్లా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీని యర్ రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయుడు నరసిం హులు, సచివాలయ సిబ్బంది హాజర య్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హాస్య జ్యోతిని ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించి అటుగా వర్గాలకు బాసటగా నిలిచి ఈ వర్గాలను దేశంలో ముందుకు తీసుకు వచ్చే విధంగా రూప కల్పన చేసిన వ్యక్తిని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన సేవల ను రాజ్యాంగ విలువ లను కాపాడిన మహోన్నత వ్యక్తి అన్నారు అదేవిధంగా తాసిల్దార్ కార్యాల యంలో కూడా అంబే ద్కర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి సిబ్బంది నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి అమర్నాథ్ రెడ్డి, రెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న, సర్వేయర్ బాల పెద్దన్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ మహేష్, సచివాల ఇంజనీరింగ్ అధికారి సాయి తేజ్ నాయక్, రోజా, పారిశుధ్య కార్మికులు శ్రీరాములు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని తలుపూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వడ్డీపల్లి గ్రామానికి చెందిన ఓం ప్రకాష్ (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓం ప్రకాష్ నగరంలోని రిలయన్స్ మార్ట్ లో క్యాషియర్ గా పనిచేస్తున్నాడు. ఉదయం షిఫ్ట్ కావడంతో తన ద్విచక్ర వాహనంలో వేగంగా వస్తున్నాడు. తలుపుల వద్ద ట్రాక్టర్ మరమ్మతుకు గురికావడంతో రోడ్డు పక్కన ఆపి ఉంచాడు. దీంతో చీకటి సమయంలో ట్రాక్టర్ ను వెనుక నుంచి వేగంగా ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో యాచకుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీరాములు (50) అనే యాచకుడు మృతి చెందాడు. ఈ సంఘ టనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొనడంతో యాచకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి అతని సంబంధికులు కుటుంబ సభ్యులు తగిన ఆధారాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అధికారులను సంప్రదిస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని అంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటిక జయరాం ఆధ్వ ర్యంలో ఆదివారం నగరంలో నిర్వహించారు. స్థానిక సప్తగిరి



సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళి అంబేద్కర్ కు పూలమల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలను కార్యవర్గ సభ్యులతో పాటు కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఫోటోలు పంచి పెట్టారు. వారు మాట్లాడుతూ రాజ్యంగా నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అసోసియేషన్ ఉద్యోగుల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, పి.అర్.సి.వెంటనే పరిష్కరిం చాలని, ఒకటవ తారికు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలసివచ్చే రికాగ్నిస్డ్ సంఘాలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కటిక జయరాం, గౌరవ అధ్యక్షులు గంధం ప్రకాశ్ బాబు, ముఖ్య సలహాదారు సునీల్, ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, ఉపాధ్యక్షుడు శాంతి ముని,ఆర్థిక కార్యదర్శి లక్ష్మీనారాయణ, రామ, రామంజినమ్మ, సునీత, పవన్,ఆంజనేయులు, నాగరాజు, ఆదినారాయణ, పుల్లయ్య, నరసింహులు, ఆంజనేయులు,మనోహర్, పాల్గొన్నారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం...

### – జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సీఎం జగన్మోహన్ రెడ్డి పై జరిగిన రాళ్లదాడిని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన జిల్లా అధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. సాక్షాత్తు దాడి చేసి హతమార్చాలనుకుంటే సామాన్య ప్రజలకు రాష్ట్రంలో భద్రత ఉందా.. ఈ సంఘటన ద్వారా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించి పోయిందని స్పష్టమవుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగడానికి అనర్హులని ఈ సంఘటన రుజువు చేసిందన్నారు. జరిగిన దానిని రాజకీయంగా వాడుకునేందుకు ప్రతిపక్ష నాయకులు పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు బిజెపి నాయకులను విమర్శిం చడం వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. గతంలో కోడి కత్తి సంఘటన, వివేకానంద రెడ్డి హత్య సంఘటన వాడుకొని 2019 ఎన్నికలకు జగన్మోహన్ రెడ్డి వచ్చారని ఇప్పుడు అదే విధంగా డ్రామాలు చేస్తున్నారన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. తక్షణమే డిజిపి, ఇంటెలిజెన్సీ, అన్ని భద్రత విభాగాలకు చెందిన తగిన చర్యలు తీసుకొని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు జయరామిరెడ్డి పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగం పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి

### – ఎస్సీ ,ఎస్టీ ఫోరం జిల్లా కమిటీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఎస్సీ, ఎస్టీ ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనం గా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహా నికి ఫోరం నాయకులు పూల మాలలు



వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం వర్ధిల్లాలని పటిష్టంగా అమలుపరిచేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల యల్లన్న, పోలా వీరాంజనేయులు, సబ్ డివిజనల్ ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మీనుగా రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ ఫోరం, రాష్ట్ర నాయకులు బండారు రామాంజనేయులు, రాకెట్ల హనుమన్న, బోరంపల్లి రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అప్ప కమిటీ అధ్యక్షులు బంగి ఓబులపతి, ఎస్సీ జన సంఘం అధ్యక్షులు దాసగానిపల్లి కుల్లాయప్ప,



ఎమ్మెస్ ఎఫ్ నాయకులు నాగేష్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మధు, భాస్కర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల కోసం పోరాడుతామని వారు తెలిపారు.

## సుధాకర్‌ను ఆశీర్వదిస్తే మడకశిరను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..

### – సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి

అగళి మేజర్ న్యూస్: : మడకశిర అభివృద్ధి భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఒక్కసారి అవకాశం కల్పిస్తే మడకశిర ను సశ్యశ్యామలం చేస్తానని సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోడిపల్లి, రామనపల్లి, అగళి, నరసంభూది పంచాయతీ లోని గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మాజీ ఏపీపీసీసీ అధ్యక్షులు సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్.నీలకంఠాపురం రఘువీరారెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువీరా రెడ్డి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని వైకాపా, తెదేపాలు, మడకశిర అభివృద్ధిని విస్మరించాయని కావున వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ ను గెలిపిస్తే రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వచ్చే 50 ఏళ్లకు మడకశిర నియోజకవర్గనికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి నాకున్న పరిచయాలతో శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని, ప్రతి పేద మహిళలకు నెలకు 8,333 రూపాయలు చొప్పున నేరుగా మహిళా ఖాతాల్లోకి జామ చేయడం జరుగుతుందన్నారు.



వైకాపా టిడిపి నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక.

శనివారం కోడిపల్లి అగళి, రామనపల్లి, నరసంభూది పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డి సమక్షంలో ప్రతి గ్రామం నుంచి ముగ్గురు నలుగురు చొప్పున తెలుగుదేశం పార్టీ వైకాపా నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ లోకేష్ ఎస్సీ సెల్ నరసప్ప,బి బ్లాక్ అద్యక్షుడు త్యాగరాజు,బలిజ సంఘం అధ్యక్షుడు దేవరాజ్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజన్న, బి టి వన్నెష్, నరసే గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, మీసాల చౌడప్ప మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచం మెచ్చిన మేధావి డా. బి.ఆర్ అంబేద్కర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం అనంతపురం రూరల్ మండలం సోముల దొడ్డి గ్రామంలో ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి ఆది ఆంధ్ర సాకే శంకర్, అడ్వకేట్ నారాయణప్ప, ఎన్ ఎస్ యు వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే సాయికుమార్, ఎమ్మార్పీఎస్ రామంజి, జాన్ ప్రకాష్ ,బాలకృష్ణ కార్పెంటర్ శ్రీనివాసులు, లింగమయ్య, ప్రసాద్, రామంజి, మంజు ,యాగంటి చౌడప్ప, సాయి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్‌పై దాడి పిరికి పంద చర్య

### – గ్రీన్ భారత్ నియోజకవర్గ అధ్యక్షులు కామరాజు



అగళి మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై రాళ్ల దాడి దారుణమని ఈ ఘటనను రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా ఖండిస్తున్నారని గ్రీన్ భారత్ నియోజకవర్గ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు పేర్కొన్నారు. ఈ రాళ్ల దాడి పిరికిపందల చర్య అంటూ మండిపడ్డారు. ఆదివారం అయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇది ఆకతాయిలు చేసిన పని కాదని పక్కా ప్లాన్‌తో చేశారని తెలిపా రు. ఈ ఘటనపై ప్రధానితో సహా పలు రాష్ట్ర ముఖ్యమంత్రులు రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించారన్నారు. ఇలాంటి కుట్రలు ఎన్ని చేసినా కూడా జగన్మోహన్ రెడ్డి దేవుని ఆశీస్సులు ప్రజల చల్లని దీవెనలు ఉన్నాయని రానున్న రోజుల్లో సంపూర్ణమెజారిటీతో గెలిచి అధికారంలోకి వస్తున్నారని ఆయన తెలిపారు సీఎం జగన్ కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే చంద్రబాబు ఈ దాడి చేయించారని ఆరోపించారు ఈ విషయం లో ఈసీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనపై విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు అనంతపురం నగరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ డా. చిన్నోళ్ల తిరుపాలు, జిల్లా కన్వీనర్ మేచ్చిరి జయప్రకాష్ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు పలు ప్రాంతాల్లోని అనాధలు, యాచకులు, నిరుపేదలకు ఆహార ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మహనీయుడు అంబేద్కర్ జయంతి రోజున పేదలకు ఏదైనా సేవ చేయాలని ఉద్దేశంతో నిరాశ్రయులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ మందల పకీరప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు కూడేరు లక్ష్మన్న, సింగనమల పాండురంగయ్య, అండేపల్లి కిరణ్, కోటంక రామాంజనేయులు పాల్గొన్నారు.



## ఎస్‌టియు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి..

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : సమసమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పరితపించిన కృషీవలుడు, మేథావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భముగా ఆదివారం ఎస్‌టియు నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారతస్వాతంత్ర్య ఉద్యమానికి సమాంతరంగా, దేశంలో సామాజిక అణచివే తను సవాలు చేస్తూ అనగారిన వర్గాల హక్కుల కోసం, అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన నాయకుడు అంబేద్కర్ అని పేర్కొ న్నాడు. భారత రాజ్యాంగ రచనలో సైతం బడుగు బల హీన వర్గాలకు సామా జిక, రాజకీయ సమా నత్వం కోసం తపించిన రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ అని తెలిపారు. బాబా సాహెబ్ ఆశయ సాధన కోసం మన మందరం ముందుకు నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి లక్ష్మి ప్రసాద్, జిల్లా ఆర్థిక కమిటీ మెంబర్ ప్రసాద్, జిల్లా కార్య దర్శి వెంకటరమణా నాయక్, కదిరి మం డల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి నాయక్, శంకర్ నాయక్, మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు రామాంజనే యులు, వీర మహే శ్వర, తనకల్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, జగదీష్, నాయకులు షఫీ, గంగాధర్, రమేష్ కుమార్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తాం..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాజ్యాంగ సృష్టికర్త, డాక్టర్ బీఆర్. అంబేద్కర్133వ జయంతి సంధర్భంగా ఆదివారం నగరంలో అంబేద్కర్ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, అనంతపురం జిల్లా కురుగుంట మాజీఎంపీటీసీ ఈశ్వరయ్య పులమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మహావీడు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ కుల వివక్ష లేని సమాజం నిర్మాణం కోసం పని చేస్తామని తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



అగలి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఆదివారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అగలి దళితవాడకు చెందిన యువకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్ లో ఉంచి రంగురంగు పూలమాలలతో, రకర కాల బెలూన్లతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి డప్పు వాయిద్యాలతో వందలాది మంది యువకులు ర్యాలీగా వెళుతూ సంబరాలు జరుపుకున్నారు. స్వతంత్ర భారతదేశం మొదటి న్యాయ శాఖ మంత్రి, భారతరత్న గ్రహీత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రిపై దాడి చీకటి రోజు

### – మాజీ బీసీ కమిషన్ సభ్యుడు కిష్టప్ప

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై శనివారం రాత్రి విజయవాడలో రాయితో దాడికి పాల్పడడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఓ చీకటి రోజు అని మాజీ బీసీ కమిషన్ సభ్యుడు కిష్టప్ప తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎదుర్కోలేక నీచ రాజకీయాలకు ప్రతిపక్ష పార్టీలు తెర లేపాయని అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని తనంతో ఇలాంటి నీచపు పనులకు వారు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజలలో ఆయనకు ఉన్న ఆదరణను తొలగించాలని కుట్రపూరితంగా ఇలాంటి వ్యవహారాన్ని చేపట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికలలో అఖండ విజయం సాధించి మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఆయన సవాలు విసిరారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మడకశిర మేజర్ న్యూస్ : స్వతంత్ర భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారతరత్న గ్రహీత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను బాజాపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పుర స్కరించుకుని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి వేడుకల్లో మడకశిర నియోజకవర్గ కిసాన్ మోర్చా ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా ,టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీ నారాయణ, కిసాన్ మోర్చా మార్కెట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు బానుదాస్, ఎస్సీ మండల అధ్యక్షుడు మఠం లక్ష్మీ నారాయణ,నరసింహులు ,నరాయనప్ప, మంజునాథ్, పెన్నప్ప ,విరుపాక్షి, మెలవాయి నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నల్లమాడలో ఆదివారం పంచా యతీ కార్యాలయం సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి నల్లమాడ పంచాయతీ సర్పంచ్ రమావత్ భారతి పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి కుటాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు చాంప్లా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయుడు నరసింహులు, సచివాలయ సిబ్బంది హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హాస్య జ్యోతిని ఎస్సీ ఎస్టీ బీసీల కు రిజర్వేషన్ సౌకర్యం కల్పించి అటుగా వర్గాలకు బాసటగా నిలిచి ఈ వర్గాలను దేశంలో ముందుకు తీసుకు వచ్చే విధంగా రూప కల్పన చేసిన వ్యక్తిని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన సేవల ను రాజ్యాంగ విలువలను కాపాడిన మహెూన్నత వ్యక్తి అన్నారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో కూడా అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి సిబ్బంది నివాళు లర్పించారు.



ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి అమర్నాథ్ రెడ్డి, రెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న, సర్వేయర్ బాల పెద్దన్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ మహేష్, సచివాల ఇంజనీరింగ్ అధికారి సాయి తేజ్ నాయక్, రోజా, పారిశుద్ధ్య కార్మికులు శ్రీరాములుపలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# అసమానతల పునాదులు పెకిలించిన ఆద్యుడు అంబేద్కర్

మడకశిర మేజర్ న్యూస్ : అసమానతలను కూకటి వేళ్ళతో పునాదులతో సహా పేకలించడానికి పూనుకున్న మహా మేధావి అంబేద్కర్ అని దళిత యువత పేర్కొంటూ ఆదివారం అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పట్టణంలో ఉంటున్న ఆయన విగ్రహానికి అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది పందిళ్లు వేసి సంబరాలు తలపించే రీతిలో వేడుకలు జరిపారు. అనంతరం ఆయన చిత్రపటాన్ని భారీ వాహనాల్లో అధిష్టించి డీజే సౌండ్ సిస్టం అమర్చి వయోభేదం లేకుండా నృత్య విన్యాసాలు చేస్తూ భారీ ప్రదర్శన నిర్వ హించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ వివక్షత, అస్పృశ్యత, అంటరానితనం వంటి అవమానతల పునా దులను పెకలించిన ఆదర్శ మహనీయుడని కొనియా డారు. కసితో విద్యనార్జించి ప్రపంచ మేధావులచే "ప్రపంచ విజ్ఞాన్ పురుష్"గా నీరాశజనాలను అందుకొన్న మేధావి అని పేర్కొన్నారు. అంతేకాకుండా "బోధించు, సమీకరించు, పోరాడు" అంటూ మనువాద చాందస భావాలపై తిరుగుబాటు బావుట ఎగరేసిన



సామాజిక విప్లవకారుడనిఅభివర్ణించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ స్వేచ్ఛ, సమాన త్వం, సౌభ్రా తత్త్వం, లౌకిక, ప్రజాస్వామ్య భావాలచే పరిణవిల్లుతున్నదనికొనియాడారు. ఆయన రచించిన భారత " రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి" సమాజాన్ని చైతన్యం చేయవలసిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.

# 60 గిరిజన కుటుంబాలు ఎన్డిఏ కూటమిలోకి చేరిక

### – ధర్మవరం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ ఆహ్వానం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ముదిగుబ్బ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మనోహర్, బిజెపి నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండాకు చెందిన సుమారు 60 కుటుంబాల వారు తెలుగుదేశం , బిజెపి పార్టీలోకి చేరారు. బత్తలపల్లి మండలం లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తెలు గుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ఎన్డీఏ ఎంఎల్ఏ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ఈ గిరిజన కుటుంబాలు తెలు గుదేశం పార్టీలో చేర డం జరిగింది. వీరికి నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. మండల కేంద్రం లో వైకాపా ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున గిరిజన ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న సమ యంలో సుమారు 60



గిరిజన కుటుంబాలు తెలుగుదేశం బిజెపి లోకి చేరడం ఇక్కడ చర్చనీయాంశమైంది.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికారం వైపు పయనిద్దాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి అనంతపురం జిల్లా లో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు వైకే విశ్వనాథ్, జాతీయ నాయకులు బిసిఆర్ దాస్, సామ్రాట్ కే బి మధు మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. వారు మాట్లాడు తూ అంబేద్కర్ అంటరాని తనం, వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం దిశగా బడుగు బలహీన వర్గాల ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప. ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్,ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు సాకే అమర్నాథ్,ఎం ఈఎఫ్ రాష్ట్ర నాయకులు ఎల్లప్ప



గారి గంగాధర,మహిళా నాయకురాలు స్వతంత్ర కుమారి, మహిళా జిల్లా నాయకురాలు శాంతకుమారి, సింగనమల ఓబులమ్మ, తాడిపత్రి శివ, లక్ష్మీనారాయణ, వాసు, పాల్గొన్నారు.